KIDStory®

KIDStory is a program of

kids around the world®

# యేసు కథ

“ఒక తరమువారు మరియొక తరమువారియెదుట నీ క్రియలను కొనియాడుదురు

నీ పరాక్రమక్రియలను తెలియజేయుదురు.” కీర్తనలు 145:4

Unless otherwise indicated, all Scripture quotations are from The Holy Bible, New Century Version®. Copyright © 2005 by Thomas Nelson, Inc. Used by permission. All rights reserved.

©Kids Around the World 2016
katw.net

# కిడ్‌స్టోరీ, స్టోరీక్లబ్‌లకు స్వాగతం

**"ఒక తరమువారు మరొక తరమువారి యెదుట నీ క్రియలను కొనియాడుదురు, నీ పరాక్రమక్రియలను తెలియజేయుదురు" – కీర్తన 145:4**

యేసు చలనచిత్రం ద్వారా మీ సమాజంలోని చిన్నబిడ్డలను చేరి వారిని శిష్యులనుగా తయారుచెయ్యడానికి నిర్ణయించుకొన్నందుకు మేము చాలా సంతోషించుచున్నాము. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమందిని ప్రభావితం చేసింది. ఇప్పుడు చిన్నపిల్లలకొరకు ప్రత్యేక చిత్రం అందుబాటులో ఉంది.

ఈ చేతిపుస్తకంలోని పరికరాలు, పాఠాలు *కిడ్‌స్టోరీ* అనే వ్యూహాత్మక ప్రణాళికలో భాగమే. చిన్నబిడ్డలు ప్రభువైన యేసును కలుసుకోడానికి తగిన వాతావరణాన్ని తయారుచెయ్యడంలో నాయకులను ఇది సిద్ధపరుస్తుంది. ఇక్కడ మీరు కనుగొనే సత్యం బైబిలునుండి మీరు బోధించే విధానాన్ని సమూలంగా మార్పుచేస్తుందని మేము విశ్వసిస్తున్నాము. దేవుని వాక్యం, ఆయన ఆత్మ ద్వారా మీ జీవితం కూడా మార్పుచెందుతుందని నమ్ముతున్నాం. దేవుని కథావృత్తాంతానికి చిన్నబిడ్డలు సాక్షులుగా ఉంటారు దానిలో చురుకుగా పాల్గొంటారు. కేవలం దూరంగా నిలిచే ప్రేక్షకులుగా ఉండరు. *కిడ్‌స్టోరీ* ప్రభువైన యేసు విధానం మీద ఆధారపడియుంది. కథలుగా చెప్పడం, సంభాషణా పూరిత అనుభవాలు, అర్ధవంతమైన చర్చలు దీనిలో ఉంటాయి.

ఈ ప్రణాళికలు నేర్చుకోడానికి వేడుకగా ఉంటాయి. వాటిని వినియోగించడం సులభంగా ఉంటుంది, ఇతురులతో పంచుకోడానికి తేలికగా ఉంటాయి. ప్రసంగాలు చెయ్యడానికంటే వినడం ప్రాముఖ్యం అని నాయకులకు నేర్పిస్తారు. పరిశుద్ధాత్మ మాటలు వినాలి, చిన్నబిడ్డల స్పందనలు వినాలి. తరువాత చిన్నపిల్లలు కూడా వినేలా వారిని ప్రోత్సహించాలి. దేవుని మాటకు లోబడేలా వారిని ప్రోత్సహించాలి. నాయకులు అడిగే ప్రశ్నలు, సంభాషణలు కేవలం సమాచారం కోసం మాత్రమే కాదు, వారి హృదయం, మనస్సు మార్చబడేలా, పరిశుద్ధాత్మ కార్యాన్ని జరిగేలా చూడడం కోసం వాటిని వినియోగించాలి. ఆయన వృత్తాంతం, ఆత్మ ద్వారా దేవుడు ఒక జీవితాన్ని, కుటుంబాన్ని, ప్రాముఖ్యంగా ఒక సమాజాన్ని మార్పులోనికి తీసుకురావడం గురించి కిడ్‌స్టోరీ  తెలియజేస్తుంది.

---

**కీలకమైన అంశాలు**

నాయకులకు శిక్షణ ఇస్తున్నా లేక పిల్లల గుంపును నడిపిస్తున్నా కిడ్‌స్టోరీలోని ప్రతీ విభాగంలోనూ కొన్నిముఖ్యమైన వాస్తవాలను మీరు కనుగొంటారు. పిల్లలు నేర్చుకొనేలా సరియైన వాతావరణాలను సిద్ధపరచాలని కోరుతున్నాము. దేవుడు ఎవరు, వారు ఎవరు (వారి ఉద్దేశం, వారి విలువ), ప్రభువైన యేసుతో నిజమైనా, వ్యక్తిగతమైనా సంబంధాన్ని ఏ విధంగా కలిగియుండగలం అనే వాస్తవాలు నేర్చుకొనే పరిస్థితులు.

- **<u>బైబిలు</u> కేంద్రితం**: నాయకులను సిద్ధపరచడం, పిల్లలకు బోధించడంలోనీ ప్రతీ పాఠం యొక్క ప్రాముఖ్యమైన అంశం – బైబిలు కథ. కథలోని ప్రతీ అంశం కథా వృత్తాంతం వద్దకు తిరిగి తిరిగి వస్తుంటుంది, దేవుడు ఎవరు, ఆయనను ఏ విధంగా వెంబడించాలి అనే సత్యాలను కనుగొంటుంది.
- **వేడుక (వినోదం)**: ఈ సత్యాలు చిన్నబిడ్డ అనుదిన జీవితానికి అంటిపెట్టుకొని యుండాలి, వారి జీవితాలలో ఒక భాగంగా మారాలి. ఇది జరగడానికీ, చిన్నబిడ్డకు ఆసక్తికరంగా చెయ్యడానికీ కథాసమయం వినోధభరితంగా ఉండాలి. వినోదంగా, నవ్వుతో ఉన్న స్థలంలో చిన్నబిడ్డలు పాల్గొనడానికి కోరుకుంటారు, మరలా రావడానికీ, వారి స్నేహితులను తీసుకొనిరావడానికి ఆసక్తిని చూపిస్తారు.
- **శక్తివంతులుగా చెయ్యడం**: *కిడ్‌స్టోరీ* సులభంగానూ ఆచరణీయంగానూ ఉంటుంది. ఈ వ్యూహాత్మక ప్రణాళికను ఏ విధంగా వినియోగించవచ్చునో నాయకులు ఇతరులకు చూపించవచ్చు. చిన్నబిడ్డలు బైబిలు కథలను వారి కుటుంబానికీ, స్నేహితులకు చెప్పగలుగుతారు.
- **సంబంధంతో కూడినది**: *కిడ్‌స్టోరీ* పిల్లలను ప్రభువైన యేసు వద్దకు తీసుకొని వచ్చేవాటన్నిటిలోనూ, గుర్తింపతగిన సంబంధాలు అత్యంత అవసరమైన కీలకాంశం. పాఠాన్ని చెప్పడం మాత్రమే కాదు. పిల్లల్ని తెలుసుకోవడం, వారి హృదయాలలోనూ, మనసులలోనూ కలతగా ఉండే అంశాలను తెలుసుకోవడం.
- **ఆత్మ ద్వారా నడిపించబడడం**: తాను బోధించిన వాటన్నిటినీ పరిశుద్ధాత్మ బయలుపరుస్తాడని ప్రభువైన యేసు వాగ్దానం చేశాడు. పరిశుద్ధాత్మ జీవితాలను మార్చువాడు. పరిశుద్ధాత్మ మాటలను వినవలసిన అవసరం మనకు ఉంది, ఆయన నడిపిస్తున్న మార్గాలలో మనం కదలాలి.



© 2016 Kids Around the World

# స్టోరీ క్లబ్‌లు

**"ప్రభువైన యేసు తయారుచేసినలాంటి వాతావరణాలు. ఇక్కడ పిల్లలు నాయకులచేత ముఖ్యంగా ప్రభువు చేత ఆహ్వానించబడినట్లు, ప్రేమించబడినట్లు, దీవించబడినట్లుగా భావిస్తారు."**

**స్టోరీ క్లబ్** పిల్లలకు వినోదాన్ని అందించే స్థలం. ఇక్కడ తాము నేర్చుకొనేవాటినీ, అనుభవించేవాటినీ స్వేచ్ఛగా పంచుకొంటారు, దేవుని సన్నిధి చాలా స్పష్టంగానూ, వాస్తవంగానూ ఉండే స్థలం. పిల్లలు కేవలం పుస్తకాల నుండి నేర్చుకోవడం మాత్రమే కాదు, సంబంధాలనుండి నేర్చుకొంటారు. వారు భద్రంగా ఉన్నట్లుగానూ, ఇతరులచేత ఎరుగబడినట్టుగా, అంగీకరింపబడినట్లుగానూ భావిస్తారు. ఇతరులను కూడా ఆ విధంగానే చూస్తారు. తల్లిదండ్రులూ, నాయకులుకూడా నేర్చుకోడానికీ, పిల్లలను ఆత్మీయంగా నడిపించడంలో ఎదగడానికీ స్టోరీక్లబ్ సురక్షితమైన స్థలం – ప్రజలు స్థిరంగా సిద్ధపడడానికీ, ప్రోత్సహించబడడానికీ అనుకూలమైన స్థలం.

**స్టోరీ క్లబ్** ఎక్కడైనా ఎప్పుడైనా అనుకూలమైన చోట కలుసుకోవచ్చును. నాయకులు తమ సొంత పేరు దానికి ఇవ్వవచ్చు. ఐదు కీలకమైన ప్రధానాంశాల అన్వయంతో స్టోరీక్లబ్ అత్యంత విలక్షణమైందిగా కనిపిస్తుంది. స్టోరీ క్లబ్‌లో బైబిలు కథలను వినోదభరితంగానూ, సృజనాత్మకంగానూ, బైబిలుపరంగా ఖచ్చితంగా చెపుతారు. దేవుని వృత్తాంతాన్ని చెప్పడం చాలా ప్రాముఖ్యమైనదైనప్పటికీ చెప్పడం మాత్రమే చాలదు, వినడం కూడా చాలా ప్రాముఖ్యమైనదే – ఆత్మదేవుని మాట వినడం, చిన్నబిడ్డల మాటలు వినడం ద్వారా పరిశుద్ధాత్ముడు వారి హృదయాలను ఏవిధంగా ప్రేరేపిస్తున్నాడో మనకు తెలుస్తుంది.

**దేవుని కథను చెప్పడం, తిరిగి చెప్పడంలో వినియోగించిన పద్ధతులు** చిన్నబిడ్డల హృదయాలలో పరిశుద్ధాత్మదేవుడు పనిచెయ్యడానికి అనుమతించే ప్రశ్నలచేత మరింత దృఢపరచబడతాయి. పిల్లలు వినేవాటిని, నేర్చుకొనేవాటిని ఈ ప్రశ్నలు మరింత బలపరుస్తాయి, అది ఒక పరిశోధనా విధానంగా మారుతుంది. వాస్తవమైన జీవిత మార్పును తీసుకొనివస్తుంది. నాయకులు అడిగే ప్రశ్నలు కేవలం మనసులో ఉంచుకోవడం కోసం మాత్రమే కాదు, వారి మనసూ, హృదయం మార్పు చెందడానికి నాయకులు ఈ ప్రశ్నలను అడుగుతారు. నిజజీవిత అన్వయానికి ఈ ప్రశ్నలు వారిని నడిపిస్తాయి. ఇటువంటి వాతావరణం పరిశుద్ధాత్ముడు బోధిస్తూ, బయలుపరుస్తున్నదానిని కొనసాగించే అవకాశాలను నాయకులకు అందిస్తుంది.

---

పాఠాలలోనికి మనం వెళ్ళడానికి ముందు కిడ్‌స్టోరీ పాఠం, కిడ్‌క్లబ్‌లలోని వివిధములైన అంశాలను క్లుప్తంగా మీకు తెలియజేయాలని కోరుతున్నాము. ఈ అంశాలను వివరించడానికీ, వాటి రూపాన్ని తెలియజేయడానికి తుదపరి 3 పేజీలు కేటాయించడం జరిగింది. – పిల్లల్ని బైబిలు కథతోనూ, ఒకరితో ఒకరు, దేవునితోనూ నిమగ్నం చేసియుంచేలా ప్రతీదానికి ప్రత్యేకమైన ఉద్దేశం ఉంది.

బైబిలు కథలోని చిత్రవిభాగాలలో 3 పద్ధతులు కనిపిస్తాయి – యేసు చలనచిత్ర యాప్ (పరికరం), ప్రతీపాఠం పైభాగంలో ఉన్న బార్‌కోడ్‌ను స్కాన్ చెయ్యడం, దానిని క్లిక్ చెయ్యడం లేక దానిని కాపీ చేసి ఆ లింక్‌ను ఇంటర్నెట్ బ్రౌసర్‌లో అతికించడం. ***సి. ఆర్. యు***తోనూ, యేసు చలనచిత్రం వెనుక ఉన్న సిబ్బందితోనూ ఉన్న భాగస్వామ్యాన్ని బట్టి ఎంతో కృతజ్ఞత కలిగియున్నాము. దేవుడు మా ద్వారానూ, ప్రభువైన క్రీస్తు సంఘం ద్వారాను పనిచేయడానికి అంగీకరిస్తుండగా మేము మునుపెన్నడూ అడిగి ఊహించని విధంగా ఆయన అత్యధికంగా తన కార్యాన్ని చేస్తున్నాడు. ఆయనకే మహిమ!

లోకమంతటిలో ఉన్న పిల్లలు (కిడ్స్ అరౌండ్ ద వరల్డ్) గురించిన మరింత సమాచారం కోసం katw.net దర్శించండి
ప్రత్యేకించి కిడ్‌స్టోరీ గురించిన మరింత సమాచారం కోసం katw.net/kidstory దర్శించండి
సి.ఆర్.యు, యేసు చలనచిత్రం గురించిన మరింత సమాచారం కోసం jesusfilm.com దర్శించండి.

ఇందును బట్టి మీకు స్వాగతం! ప్రభువైన యేసు కథలను చెప్పడం ద్వారానూ, పరిశుద్ధాత్మ దేవుని కార్యం చెయ్యడం ద్వారా కలిగే దేవుని మార్పు నిరీక్షణతో చిన్నబిడ్డలను ప్రభావితం చెయ్యడానికి దేవుడు మీకు ద్వారాలు తెరుచునట్లు మేం ప్రార్థన చేస్తున్నాం.



© 2016 Kids Around the World

# కిడ్‌స్టోరీ కొరకు పాఠ్యరూపం

**ప్రారంభం:**

- పిల్లలు తమ వ్యక్తిగతమైన అనుభవాన్ని పంచుకొనేలా ఒక చిన్న ప్రశ్నను అడగండి లేదా ఒక చిన్న కార్యకలాపాన్ని చేయుంచండి.
- పిల్లలు అందించే జవాబు వారినుండి ఒక భావోద్రేకాన్ని కలిగించేదిగా ఉండాలి.
- “అవును” లేక “కాదు” లాంటి జవాబులకంటే ఎక్కువగా ఉండే జవాబును పొందేవిధంగా ప్రశ్నలు అడగండి.

ప్రారంభం నేరుగా బైబిలు కథకు సంబంధించిందిగా ఉండకూడదు, కాని వారి తలంపులను బైబిలు కథ వైపుకు నడిపించేలా ఉండాలి.

**నేపథ్యం:**

- పదాలను నిర్వచించండి, పిల్లలకు తెలియని భౌగోళిక ప్రదేశాలను, సాంస్కృతిక వ్యత్యాసాలను వివరించండి.
- ఈ నాటి కథకు ముందు జరిగిన ప్రాముఖ్యమైన సంఘటనలను వివరించండి.
- అవసరాన్ని బట్టి ముందు చెప్పిన పాఠంలోనుండి ముఖ్యమైన అంశాను పునర్విమర్శ చెయ్యండి.

పదాలను వివరించడానికి కథ మధ్యలో ఆగిపోకూడదు, కాబట్టి నేపథ్యసమయంలో ఆ పదాలన్నిటినీ వివరించేలా చూడండి.

**కథను చెప్పండి:**

- కథను 4 లేక 5 “అధ్యాయాలు”గా విభజించండి.
- కథలో పిల్లల్ని పాల్గొనేలా చెయ్యండి.
- కథను మరింత ఆసక్తికరంగానూ, సంభాషణపూరితంగానూ ఉంచేలా నాటకీయ అంశాలను వినియోగించండి. సాధ్యమైనంతవరకూ చిన్నబిడ్డలు గుంపులకు దృశ్యసాధనాలను వినియోగించండి.
- పిల్లలు కథను నేర్చుకొని, ఇతరులతో పంచుకొనేలా కథ యొక్క నిడివిని చాలినంతగా ఉంచండి.

బైబిలులో ఉన్న విధంగా బైబిలు కథను చెప్పండి. మీ సొంత మాటలు లేక సొంత అర్థాలు జతచెయ్యవద్దు. గుర్తుంచుకోదగినదిగా చెయ్యండి, అయితే దేవుని వాక్య ప్రకారం యదార్థమైనదిగా ఉంచండి.
మీరు చెపుతున్న కథ బైబిలునుండి వచ్చినదనీ, అది యదార్థమైనదనీ పిల్లలు తెలుసుకోవడం అత్యంత ప్రాముఖ్యం.

**మరలా చెప్పండి:**

- పిల్లలు కథను బైబిలు నుండి చదివి, మరలా చెప్పేలా చూడండి.
- పిల్లలు కథలో నిమగ్నమై యుండేలా వారిని ఒక ఆటలో గానీ, కార్యకలాపంలోగానీ ఉంచండి.

పిల్లలు కథను తిరిగి చెపుతున్నప్పుడు బైబిలు ప్రకారం ఖచ్చితంగా ఉండేలా చూడండి.

**పరిశోధన, స్పందన ప్రశ్నలు:**

- చర్చను పరిశుద్ధాత్ముడు నడిపించేలా ఈ పాఠం గురించి ప్రార్థన చెయ్యండి.
- కథలో పిల్లల్ని పాల్గొనేలా చెయ్యండి.
- కేవలం మనసును మాత్రమే కదిలించే ప్రశ్నలు కాకుండా హృదయాన్ని కదిలించే ప్రశ్నలు వినియోగించండి.

కథలోని వాస్తవాలను గుర్తుంచుకోవడం నుండి దేవుడు వారి హృదయాలలోనూ, జీవితాలలోనూ ఏమి చేయుచున్నాడని ఆలోచించేలా నడిపించండి.

పాఠంలో ప్రత్యేకించి అంశాల అంతర్భావాలను గురించి పరిశుద్ధాత్మ దేవుడు ప్రతీ ఒక్కరితో మాట్లాడునట్లు కోరుతున్నాము.


© 2016 Kids Around the World

## కిడ్‌స్టోరీ పాఠాలకు తలంపులు

**(మరిన్ని తలంపుల కొరకు ఈ వ్యాసానికి చివరి భాగంలో ఉన్న అదనపు వనరుల పేజీలను చూడండి)**

---

**కథను చెప్పండి:**

- దుస్తులు, వస్తువులు వినియోగించండి.
- పిల్లలను శబ్ద ప్రభావాలు చెయ్యనివ్వండి. (వర్షం వస్తున్న శబ్దం కోసం చేతులు ఒకదాని నొకటి రాపిడి చెయ్యడం)
- గది చుట్టూ తిరగండి, అనేకమైన ముఖకవళికలు చూపించండి
- మొదటి వ్యక్తిగా కథను చెప్పండి (మీరే కథలోని వ్యక్తిలా ఊహించుకొని చెప్పండి)

**కథను తిరిగి చెప్పండి:**

- ఆట: మ్యూజికల్ చైర్స్, కుర్చీలేకుండా నిలిచిపోయిన చిన్నబిడ్డ కథలోని మొదటి భాగాన్ని చెప్పాలి. కథ పూర్తి అయ్యేంత వరకూ ఆటను కొనసాగించండి.
- చిత్రం: వ్యాపారప్రకటన చట్రం. కథను చెప్పడానికి రోడ్డు ప్రక్కన ఉండే వ్యాపార ప్రకటన చట్రాన్ని తయారు చెయ్యండి.
- నాటిక: పిల్లలకు ఒక వస్తువును ఇవ్వండి, కథను చెప్పడానికి వారు దానిని ఎన్ని విధాలుగా వినియోగిస్తారో చూడండి
- సంగీతం: కథలోని ప్రధాన సంఘటనలకు సంబంధించి ఒక రాగాన్ని తయారుచెయ్యండి.
- రాయడం: తరువాత ఏమిటి? పిల్లలు కథలో వినినదానిని బట్టి దేవుడు వారిని ఏమి చెయ్యమని కోరుతున్నాడో రాయమని చెప్పండి.


---

**పరిశోధన, స్పందన ప్రశ్నలు:**
**మనసు సంబంధ ప్రశ్నలు (వాస్తవాలు)**



- కథలో కనిపిస్తున్నదేమిటి?
- నిన్ను కథలో ఊహించుకోగలరా? నీవు ఏమి విన్నావు/చూచావు/వాసన చూశావు/భావించావు?
- కథలో ప్రభువైన యేసు/దేవుడు వారికి ఏమి నేర్పిస్తున్నాడు?
- .......... జరిగినప్పుడు ప్రభువైన యేసు/దేవుడు ఏ విధంగా స్పందిస్తున్నాడు?
- ప్రభువైన యేసు/దేవుడు ఏ విధంగా ఉన్నట్లు మనం నేర్చుకొంటున్నాము?
- కథలోని వ్యక్తులు ఏ విధంగా ఒకేలా ఉన్నారు? భిన్నంగా ఉన్నారు?

**హృదయ సంబంధ ప్రశ్నలు (భావాలు)**



- ఈ నాటి కథలో అత్యంత ప్రాముఖ్యమైన భాగం ఏమిటి అని నీవు తలస్తున్నావు?
- ఈ కథను నీవు వింటున్నప్పుడు నీకు కలిగిన భావాలు ఏమిటి?
- ఈ కథలోని ................మనసు, హృదయంలో ఎటువంటి తలంపులు కలిగాయని నీవు తలస్తున్నావు?
- ప్రభువైన యేసు/దేవుని గురించి ఇప్పుడు నీవు ఏమి తలస్తున్నావు?
- దేవుడు ఈ కథను బైబిలు ఎందుకు ఉంచాడని నీవు తలస్తున్నావు?
- కథలోని వ్యక్తులు ఏ విధంగా ఒకేలా ఉన్నారు? భిన్నంగా ఉన్నారు?

**చేతి ప్రశ్నలు (క్రియ)**



- నీ జీవితంలో ఖచ్చితంగా మార్పు చేసుకోవాలని నీవు తలంచేలా నీవు ఈ రోజున వినినదేమిటి?
- కథను వినిన తరువాత నీవు ఏ విధంగా భిన్నమైన జీవితాన్ని జీవించబోతున్నావు?
- ఈ కథను ఈ వారం ఎవరితో పంచుకోబోతున్నావు?
- దేవుడు ఆయన కథలో నిన్ను ఎటువంటి పాత్రగా ఉంచడానికి కోరుతున్నాడని నీవు ఏ విధంగా తలస్తున్నావు?



© 2016 Kids Around the World

# స్టోరీక్లబ్‌ల కొరకు నమూనా జాబితా

**స్వాగతం**:

- పిల్లలకు శుభములు చెప్పండి. మీరు వారిని స్వాగతించారని వారిని తెలుసుకోనివ్వండి.
- సమావేశ సమయాన్ని లాంచన ప్రాయంగా ఆరంభించండి
- ప్రార్థన

స్వాగత సమయంలో పిల్లలందరినీ ఒక చోట సమావేశ పరచే సమయం, మీరు వారిని స్వాగతించారని, తమ నాయకునితోనూ, ఇతరులతోనూ సంబంధాన్ని కలిగి యున్నారని భావించనీయండి.

**ఆటలు**:

- సంతోషంగా సమయాన్ని గడపండి. (వినోదం)
- సంబంధాలు ఉన్నచోట పిల్లలు, నాయకులు చురుకుగా పాల్గొంటారు.
- పిల్లలందరూ పాల్గొనగలిగేలా ఆటలను ఎంపిక చెయ్యండి.

పిల్లలందరూ చక్కటి వినోదాన్ని కలిగియుండేలాంటి వాతావరణాన్ని సిద్ధపరచాలి. అందరూ పాల్గొనాలి, వారు తమ స్నేహితుల్ని కూడా ఆహ్వానించే వాతావరణాన్ని సిద్ధపరచాలి.

**పెద్దగుంపు**:

- చిన్నబిడ్డని సంబంధపరచేది: పిల్లలు తమ నాయకునితో చిన్న గుంపులో కలుస్తారు. ఆ వారంలోని కథలను పంచుకొంటారు. గత పాఠంలోని చేతి ప్రశ్నలకు జవాబుల ద్వారా వచ్చిన నిర్ణయాల కొనసాగింపు పునర్విమర్శ దీనిలో ఉంటుంది. **ఆరంభం** ఇక్కడ చెయ్యవచ్చు లేక పెద్దగుంపులో చెయ్యవచ్చు.
- ఆరాధన: దేవునితో సంబంధ సమయం.
- **నేపథ్యం**, సృజనాత్మకంగా **బైబిలు కథను చెప్పడం**.
- కథ పునర్విమర్శ, వీలునుబట్టి ఒకసారి కథను తిరిగి చెప్పే కార్యకలాపం.

చిన్నబిడ్డను సంబంధపరచే సమయంలో వ్యక్తిగత సంభాషణ జరుగుతున్నప్పుడు శిష్యులనుగా తయారు చెయ్యడం కొనసాగించవచ్చు. గత పాఠంలోని చేతి ప్రశ్నలకు ఇచ్చిన జవాబులను కొనసాగించండి.
పిల్లలు కథలో తమను తాము ఊహించుకొనేలా వివిధ పద్ధతులలో బైబిలు కథను చెప్పండి.
చిన్నగుంపు సంభాషణ ద్వారా సమాజభావన ఉంది, ఆరాధన, దేవుని వాక్యం ద్వారా సంబంధపడడం ఉంది.

**చిన్న గుంపు**:

- ప్రతీ వారం విభిన్నమైన కార్యకలాపాలను చేస్తూ కథను **మరల చెప్పండి**.
- మనసు, హృదయం సంబంధ ప్రశ్నలు. చేతి ప్రశ్నలు అడగండి.
- ప్రార్థనతో ముగించండి, ఆశీర్వాదం ఇవ్వండి.

దేవుని వాక్యం ద్వారా చిన్నబిడ్డలను శిష్యులనుగా సిద్ధపరస్తుండగా వారికి ప్రేమను, శ్రద్ధను చూపించే సమయం.

**ముగింపు**:

- బైబిలు కథను తిరిగి చెప్పడానికి స్వచ్ఛందంగా ముందుకు రండి.
- ముగింపు మాటలు, ప్రకటనలు, ప్రార్థన
- తల్లిదండ్రులకు శుభములు చెప్పండి.

క్లబ్‌సమావేశాన్ని ముగింపుకు తీసుకొనిరండి. సాక్ష్యాలతోనూ, తమ స్నేహితులతోనూ తిరిగి వచ్చేలా ప్రోత్సాహాన్ని కలిగించండి.


© 2016 Kids Around the World

# యేసు చలనచిత్రం
## స్టోరీక్లబ్ పాఠాలు

| | | |
|---|---|---|
| **1.** | యేసు జననం | లూకా **2** :**1-11, 16-18** |
| **2.** | యేసు బాల్యం | లూకా **2** :**41-52** |
| **3.** | చేపలు పట్టడంలో అద్భుతం | లూకా **5** :**1-11** |
| **4.** | యాయీరు కుమార్తె | లూకా **8** :**40-52, 49-56** |
| **5.** | పాపాత్మురాలైన స్త్రీ క్షమించబడింది | లూకా **7** :**36-48** |
| **6.** | యేసు తుఫానును నిమ్మళపరచడం | లూకా **8** :**22-25** |
| **7.** | **5000** మందికి ఆహారం పెట్టడం | లూకా **9** :**10-17** |
| **8.** | బర్తిమయిని బాగుచెయ్యడం | లూకా **18** :**35-43** |
| **9.** | యేసు. జక్కయ్య | లూకా **19** :**1-10** |
| **10.** | విధవరాలి కానుక | లూకా **21** :**1-4** |
| **11.** | చివరి భోజనం | లూకా **22** :**13-20, 31-34** |
| **12.** | యేసు సిలువ వేయబడడం | లూకా **23** :**20-26, 44-48** |
| **13.** | సమాధి ఖాళీగా ఉంది | లూకా **24** :**1-12** |

అదనపు వనరుల పేజీలు



© 2016 Kids Around the World

# యేసు జననం

## లూకా 2 :1-11, 16-18

1. **పునర్విమర్శ**

   మీ గుంపుతో ఒకవేళ మీకిది మొట్టమొదటి సమావేశం కావచ్చును. తరగతిలోని ప్రతిఒక్కరూ తమని తాము పరిచయం చేసుకొననివ్వండి. తమను గురించి తాము ఇష్టపడే ఒక మాటను పంచుకోనివ్వండి. వారు ఆత్మీయంగా యే స్థాయిలో ఉన్నారో తెలుసుకోడానికి దేవుని గురించి వారికి తెలిసిన ఒక మాటను పంచుకోనివ్వండి.

2. **ప్రారంభం**

   మీకు ఎక్కువగా ఆశ్యర్యాన్ని కలిగించి సంఘటన ఏది?

3. **నేపథ్యం -**

4. **కథను చెప్పండి -**

5. **తిరిగి చెప్పండి**

   కథ పునర్విమర్శ: ప్రశ్నలు, ఖాళీలు పూర్తి చెయ్యడం, పొరపాటు పదాలను సరిచెయ్యడం మొదలైనవాటిని వినియోగిస్తూ కథలోనికి వెళ్ళండి. వారి వద్ద బైబిలు ఉన్నట్లయితే వారు మిమ్మల్ని వెంబడించవచ్చు.

   **తాడు ఆట**: 15 అంగుళాల తాడు తీసుకోండి. దానికి అంచుల్లో ముడివేయండి. అందరినీ వృత్తంలో నిలువబెట్టి తాడును రెండు చేతులతో పట్టుకొననివ్వండి. మీరు పిలువగానే లేక ఏదైనా సంగీతం వినిపించినప్పుడు అందరూ తమ చేతులలోనే తాడును ఎడమవైపుకు అందించనివ్వండి, “ఆగండి” అని మీరు అరచినప్పుడు ఆ తాడుకున్న ముడి ఎవరి దగ్గర ఉన్నదో వారు కథలో తరువాత జరిగిన సంఘటనను చెప్పాలి. మీరు “చాలు” అనిన తరువాత ఆ తాడును ఎడమచేతినైపుకు పంపడం ఆరంభించాలి. కథను పూర్తిగా చెప్పేంతవరకూ ఆ ఆట కొనసాగించాలి.

**యేసు చలన చిత్రం – తదనుగుణ భాగం:**

- యేసు చలన చిత్ర పరికరం మీద గమనించండి
- పాఠ్యఅంశంలో ఉన్న క్యుఆర్ ను స్కాన్ చెయ్యండి
- వీడియో లింక్: **https://goo.gl/BVAJhJ**

**నేపథ్యం**

ఆరంభంలో దేవుడు సమస్తాన్ని సృష్టించాడు, మానవుడినీ, స్త్రీని కూడా సృష్టించాడు. మనిషికి ఆదాము అని, స్త్రీకి హవ్వ అని పేరు పెట్టాడు. దేవుడు ఒక అందమైన తోటలో వారిద్దరినీ ఉంచాడు. ఒకరోజున వారు దేవునితో అబద్ధమాడారు, ఆయనకు అవిధేయత చూపారు. వారు ఏదెను తోటలో ఉండలేకపోయారు. దేవుడు వారిని ప్రేమించలేదు అని కాదు, వారి పట్ల, వారి ద్వారా వచ్చిన అనేక కుటుంబాల పట్ల అద్భుతమైన ప్రేమను దేవుడు కలిగియున్నాడు. అయితే ప్రజలు దేవునికి అవిధేయత చూపుతూనే వచ్చారు. మనుష్యులు తిరిగి తన వైపుకు నచ్చేలా దేవుడు అనేకమైన కార్యాలను చేశాడు. అనుసరించడానికి నియమాలు, వారిమీద పరిపాలన చెయ్యడానికి రాజులు, దేవుడు ఏమి తలస్తున్నాడు అని చెప్పడానికి మనుష్యులు, వారితో ఇంకా ఉండడానికి దేవుడు ఏ విధంగా కోరుకుంటున్నాడో అని చెప్పే వ్యక్తులు. ఏదీ పనిచెయ్యలేదు. క్రమంగా దేవుడు తన వద్ద ఉన్న అత్యంత ప్రశస్తమైన దానిని ఇవ్వబోతున్నాడు. దానిని అంగీకరించే ప్రతీ ఒక్కరికీ అది ఒక బహుమతిగా ఉంది. క్రిస్టమస్ దినం రాబోతుంది.

**బైబిలు కథ**

ప్రజా సంఖ్యలో నమోదు కావడానికి ప్రతీ ఒక్కరూ తమ సొంత పట్టణాలకూ, గ్రామాలకు వెళ్ళాలని ఒక ఆజ్ఞ జారీ అయ్యింది.. అందుచేత యోసేపు మరియను తీసుకొని బెత్లెహేముకు వెళ్ళాడు. సత్రంలో వారికి చోటులేని కారణంగా పశువుల పాకలో మరియ తన శిశువును ఉంచింది.

(తరువాత పేజీలో కథ కొనసాగించబడింది)



© 2016 Kids Around the World

6. **పరిశోధన ప్రశ్నలు**

- ఈ రోజు బైబిలు కథలో నీకు ఏమి నచ్చింది?
- ఈ కథలో ఉన్న వ్యక్తులు ఎవరు?
- మరియ, ఇతరులు చేసుకొన్న ఎంపికలు ఏమిటి?
- వారు ఇంకా ఏమి చేసియుండవచ్చు? ప్రజలు చేసుకొన్న ఎంపికలను బట్టి ఏమి జరిగింది?
- దేవుని దూతలు గొర్రెల కాపరులను దర్శించినప్పుడు ఏ విధంగా ఉన్నదో నాకు చాలా ఆశ్చర్యంగా అనిపిస్తుంది. నీవు గొర్రెల కాపరివి అయితే నీవు ఏమి చేసియుండేవాడివి?
- ఈ రోజు కథలో చేసిన విధంగా దేవుడు నీకు కనిపిస్తే నీవు ఏమి చేస్తావు?
- ఈ రోజున దేవుని నుండి ఎటువంటి మంచి వార్తను వినాలని నీవు కోరుతున్నావు? ఇతరులతో దేవుని గురించి ఎటువంటి మంచివార్తను పంచుకొంటావు?
- ఈ రోజు బైబిలు కథలో అత్యంత ప్రాముఖ్యమైన అంశం ఏమిటని నీవు తలస్తున్నావు?
- దేవుడు ............................ అని ఈ రోజున నేను నేర్చుకొన్నాను.

7. **వ్యక్తిగత స్పందన ప్రశ్నలు**:

- ఈ రోజు కథలో మరియ, యోసేపు, గొర్రెలకాపరులవలే నీవు కూడ దేవుని కథలో భాగం కావాలని దేవుడు కోరుతున్నాడు. తన కథలో నీవు భాగం కావాలని దేవుడు కోరుతున్నాడని నీవు ఏ విధంగా తలస్తున్నావు?
- ఈ కథను ఈ వారం ఎవరితో పంచుకోబోతున్నావు?

**బైబిలు కథ** (కొనసాగింపు)

ఆ రాత్రి కొందరు గొర్రెల కాపరులు పొలములో తమ గొర్రెలను కాచుకొంటూ ఉన్నారు. దేవుని దూత వారి యెదుట ప్రత్యక్షం అయ్యాడు, వారు భయపడ్డారు. దేవుని దూత ఇలా చెప్పాడు, "భయపడకండి, ప్రజలందరికీ కలుగబోయే మంచి వార్తను మీకు తెలియజేస్తాను. ఈ రోజు మీకు రక్షకుడు పుట్టాడు, ఆయన ప్రభువైన క్రీస్తు."

గొర్రెల కాపరులు త్వరగా వెళ్ళి మరియను, యోసేపును, శిశువును చూశారు. వారు శిశువు చూసినప్పుడు దేవుని దూత వారితో చెప్పిన మాటలను తెలియజేశారు. ప్రతీ ఒక్కరూ ఆశ్చర్యపోయారు. గొర్రెలకాపరులు దేవుణ్ణి స్తుతిస్తూ తమ గొర్రెలవద్దకు వెళ్ళిపోయారు. వారు చూసినదానంతటిని బట్టి, విన్న దాన్నంతటిని బట్టి దేవునికి వందనాలు తెలియజేశారు.

8. **ముగింపు ఆశీర్వాదం**:
*ప్రభువైన యేసూ, మేము నీ మాట వినాలని, నీకు లోబడాలని మా విషయంలో నీవు కోరిక కలిగియున్నావని మాకు తెలుసు. నిన్ను విశ్వసించి, నీకు లోబడే కోరిక ప్రతీ చిన్నబిడ్డలో కలిగించు. కేవలం నిన్ను లేక ఇతరులను మెప్పించడానికి ప్రయత్నం చెయ్యకుండా సహాయం చెయ్యి.* (1 రాజులు 15:22 వచనం చదవండి.)



© 2016 Kids Around the World

# యేసు బాల్యం

## లూకా 2 :41-52

1. **పునర్విమర్శ**

   గతవారం మనం ప్రభువైన యేసు జననం గురించి మాట్లాడడం ఆరంభించాం. ఆ కథ మీలో ఎవరికి గుర్తు ఉంది? ఈ వారంలో దేవుడు మిమ్ములను ఏదైనా చెయ్యమని చెప్పిన సందర్భం ఉందా? అప్పుడు మీరు ఏమి చేసారు? ఆ కథను మీరు ఎవరితో పంచుకొన్నారు?

2. **ప్రారంభం**

   మీరు వినోదాన్ని పొందిన ప్రయాణం ఏమిటి?

3. **నేపథ్యం -**

4. **కథను చెప్పండి -**

5. **తిరిగి చెప్పండి**

   **కథ పునర్విమర్శ**: ప్రశ్నలు, ఖాళీలు పూర్తిచెయ్యడం, పొరపాటు పదాలను సరిచెయ్యడం మొదలైనవాటిని వినియోగిస్తూ కథలోనికి వెళ్ళండి. వారి వద్ద బైబిలు ఉన్నట్లయితే వారు మిమ్మల్ని వెంబడించవచ్చు.

   **టింగో టింగో టాంగో**: పిల్లలందరూ ఒక వృత్తంలో ఉండేలా చూడండి. "టింగో టింగో టాంగో" అని పిలుస్తూ మీ చేతిలో ఉన్న వస్తువును (బంతి) ప్రక్కవారికి అందించండి. మీరు 'టాంగో' అని పలికినప్పుడు ఎవరిచేతిలో బంతి ఉందో వారు కథలోని తరువాత భాగాన్ని చెప్పాలి. పదాల మధ్య సమయంలో తేడా ఉండేలా చూడండి, ఎందుకంటే బంతి ఎవరిచేతిలోనికి రాబోతుందో పిల్లలకు తెలియదు.

**యేసు చలన చిత్రం – తదనుగుణ భాగం**:

- యేసు చలన చిత్ర పరికరం మీద గమనించండి
- పాఠ్యాంశంలో ఉన్న క్యుఆర్ ను స్కాన్ చెయ్యండి
- వీడియో లింక్: **https://goo.gl/LzKcn8**

**నేపథ్యం**

ప్రభువైన యేసు బెత్లెహేములో పుట్టినప్పటికీ ఆయన కుటుంబం నజరేతు అనే పట్టణానికి వెళ్ళారు. మీకులానే ఆయన చిన్నపిల్లవాడు. (వారు ఏ విధంగా ఎదిగారో పిల్లల్ని మీరు అడగవచ్చు.) ప్రభువైన యేసు ఆరోగ్యంగానూ, బలంగానూ, మంచి జ్ఞానంతో ఎదుగాడని 2:40 వచనం చెపుతుంది. దేవుని దయ ఆయనమీద ఉంది. ప్రతీ సంవత్సరం ఆ కుటుంబం చేసే ప్రత్యేకమైన కార్యం ఏమిటంటే పస్కా అనే పండుగ రోజున యెరూషలెంకు వెళ్ళడం. చాలా శక్తివంతంగా దేవుడు వారి కుటంబాలను కాపాడిన విధానాన్ని జ్ఞాపకం చేసుకోవడానికి వారు వెళ్తుంటారు. వారు అక్కడ కనీసం ఒక వారం రోజులు ఉంటారు. తరువాత వారు తిరిగి నజరేతుకు వచ్చేవారు. ఈ ప్రత్యేకమైన సంవత్సరం ఏమి జరిగిందో ఇప్పుడు మనం చూద్దాం.

**బైబిలు కథ**

ప్రభువైన యేసు కుటుంబం ప్రతీ సంవత్సరం పస్కా పండుగ సమయంలో యెరూషలెంకు వెళ్తుండేవారు. యేసుకు పన్నెండు సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు వారు క్రమంగా వెళ్తున్నప్పుడు యెరూషలెంకు వెళ్ళారు. పండుగ దినాలు ముగిసిన తరువాత ఇంటికి ప్రయాణం అయ్యారు.

బాలుడైన యేసు యెరూషలెంలోనే నిలిచిపోయాడు. అయితే ఆ సంగతి తన తల్లిదండ్రులకు తెలియదు. యేసు గుంపులో ఎక్కడో తమతోనే ఉన్నాడని వారు తలంచారు. ఒక రోజంతా వారు ప్రయాణం చేశారు. అప్పుడు బాలుడైన యేసు కోసం తమ స్నేహితులు, కుటుంబ సభ్యుల మధ్య వెదకారు. .

(తరువాత పేజీలో కథ కొనసాగించబడింది)



© 2016 Kids Around the World

6. **పరిశోధన ప్రశ్నలు**

- ఈ రోజు బైబిలు కథలో ప్రాముఖ్యమైన భాగం ఏమిటి?
- కథలో నీకు బాగా నచ్చిన భాగం ఏమిటి?
- కథలో ఉన్న ప్రజలు చేసుకొన్న ఎంపికలు ఏమిటి?
- వారు ఇంకా ఏమి చేసియుండవచ్చు? ప్రజలు చేసుకొన్న ఎంపికలను బట్టి ఏమి జరిగింది?
- ప్రభువైన యేసు జ్ఞానంలో ఎదిగినట్టు దేవుని వాక్యం చెపుతుంది. ఆయన బలంగా ఎదిగాడు, మనుష్యులూ, దేవుడూ అయనను ఇష్టపడ్డారు. ప్రభువైన యేసులా ఏ విధంగా నీవు ఎదుగుతున్నావు? ఏ యే విషయాలలో దేవుడు నీ విషయంలో సంతోషిస్తున్నాడు? ఏ విషయంలో నీవు ఇంకా ఎదగవలసి ఉంది?
- ఏ యే విధాలుగా నీవు దేవునితో ఉండాలని ప్రయత్నిస్తున్నావు?
- నేను ........................... ఉన్నప్పుడు దేవుడు సంతోషిస్తాడు అని బైబిలు కథ చెపుతుంది.

7. **వ్యక్తిగత స్పందన ప్రశ్నలు**:

- ఈ రోజు కథలో బాలుడైన యేసువలే నీవు కూడ దేవుని కథలో భాగం కావాలని దేవుడు కోరుతున్నాడు. తన కథలో నీవు భాగం కావాలని దేవుడు కోరుతున్నాడని నీవు ఏ విధంగా తలస్తున్నావు?
- ఈ కథను ఈ వారం ఎవరితో పంచుకోబోతున్నావు?

**బైబిలు కథ** (కొనసాగింపు)

వారు బాలుడైన యేసును కనుగొనలేకపోయినప్పుడు, వారు యేసును వెదుకుతూ తిరిగి యెరూషలెం వెళ్ళారు. మూడు రోజులు గడిచిన తరువాత యేసు దేవాలయములో బోధకులతో కూర్చుని యుండడం వారు చూచారు. ఆయన వారి మాటలు వింటున్నాడు, వారిని ప్రశ్నలు అడుగుతున్నాడు. ఆయన మాటలు వినిన వారందరూ ఆయనకున్న జ్ఞానాన్ని బట్టి, ఆయన ఇచ్చిన జవాబులను బట్టి చాలా ఆశ్చర్యపోయారు.

యేసు తల్లిదండ్రులు ఆయనను చూచినప్పుడు వారు నిర్ఘాంతపోయారు. యేసు తల్లి మరియ ఆయనతో, "కుమారుడా, మా విషయంలో నీవు ఇలా ఎందుకు చేశావు? నీ తండ్రియు, నేనునూ నీ విషయంలో చాలా అందోళన చెందాం. నీ కొరకు వెదకుతూ ఉన్నాం" అని అడిగింది.

యేసు వారితో ఇలా చెప్పాడు, "మీరు నా కొరకు ఎందుకు వెదకుచున్నారు? నేను నా తండ్రి పనిమీద ఉండవలసిఉందని మీకు తెలియదా?" అయితే ఆయన చెప్పిన మాటలలోని భావాన్ని వారు అర్థం చేసుకోలేదు.

యేసు వారితో నజరేతుకు వెళ్ళాడు. వారికి విధేయుడిగా ఉన్నాడు. అయితే ఆయన తల్లి జరిగినవాటన్నిటిని తన హృదయంలో ఉంచుకొంది. బాలుడైన యేసు జ్ఞానమందును, శరీరమందును, దేవుని దయయందును, మనుష్యుల దయయందు వర్ధిల్లుచుండెను.

8. **ముగింపు ఆశీర్వాదం**:

*ప్రభువైన యేసూ, చిన్నవాడివిగా ఉన్నప్పుడు నీవు ఎదిగిన విధానంలో మాకు ఒక మాదిరిని చూపించినందుకు మీకు వందనాలు. ఈ పిల్లలు జ్ఞానంలోనూ, నీ యందలి దయలోనూ, మనష్యుల దయలోనూ ఎదుగునట్టు సహాయం చెయ్యండి. ఈ పిల్లలలో ప్రతీ ఒక్కరూ తండ్రి ఇంటిలో నీతో ఉండాలనే కోరిక కలిగియుండేలా ప్రతీ ఒక్కరినీ ఆశీర్వదించండి.*
(లూకా 2:49 వచనం చదవండి.)



© 2016 Kids Around the World

KIDStory

# చేపలు పట్టడంలో అద్భుతం

## లూకా 5 :1-11

1. **పునర్విమర్శ**

- గతంలో చెప్పిన కథను ఎవరైనా తిరిగి చెపుతారేమో చూడండి.
- గతంలో మనం చెప్పుకున్న కథలను ఎవరితోనైనా చెప్పారా? ఏమి జరిగిందో పంచుకోనివ్వండి.
- గత వారములనుండి పరిశుద్ధాత్మ నడిపింపుకు మీరు ఏ విధంగా స్పందిస్తున్నారు?

2. **ప్రారంభం**

నీకు ఇష్టం లేకపోయినా విధేయత చూపిన సందర్భాలు ఉన్నాయా?

3. **నేపథ్యం –**

4. **కథను చెప్పండి –**

5. **తిరిగి చెప్పండి**

**కథ పునర్విమర్శ**: ప్రశ్నలు, ఖాళీలు పూర్తిచెయ్యడం, పొరపాటు పదాలను సరిచెయ్యడం మొదలైనవాటిని వినియోగిస్తూ కథలోనికి వెళ్ళండి. వారి వద్ద బైబిలు ఉన్నట్లయితే వారు మిమ్మల్ని వెంబడించవచ్చు.

**మ్యూజికల్ చెయిర్స్**: పిల్లలందరూ ఒక వృత్తంలో ఉండేలా చూడండి. వారికందరికీ సరిపోయినన్ని కుర్చీలను ఏర్పాటు చెయ్యండి. వాటిలో ఒక దానిని తీసివేయండి. కుర్చీలు బయటివైపుకు తిరిగి యుండాలి. అందరూ కుర్చీలలో కూర్చుంటారు, ఒకరికి మాత్రం కుర్చీ ఉండదు. సంగీతం ఆరంభం అయినప్పుడు పిల్లలందరూ గడియారపు ముల్లు దిశలో నడుస్తుంటారు. మీరు సంగీతాన్ని ఆపినప్పుడు , ప్రతీ ఒక్కరూ తమ కోసం కుర్చీని చూసుకోవాలి. కుర్చీ దొరకకుండా నిలిచిపోయిన వ్యక్తి కథలోని మిగిలిన భాగాన్ని చెప్పాలి. కథ పూర్తిగా తిరిగి చెప్పేంతవరకూ ఈ విధంగా చెయ్యండి.

**యేసు చలన చిత్రం – తదనుగుణ భాగం**:

- యేసు చలన చిత్ర పరికరం మీద గమనించండి
- పాఠ్యఅంశంలో ఉన్న క్యుఆర్ ను స్కాన్ చెయ్యండి
- వీడియో లింక్: **https://goo.gl/5n8yNK**

**నేపథ్యం**

ప్రభువైన యేసు ఆ దేశమంతటా ఆశ్చర్యకార్యాలు చేస్తూ ఉన్నాడు. అనేక రోగాలనుండి ప్రజల్ని బాగు చేస్తున్నాడు. దయ్యాలు ఆయనకు లోబడుతున్నాయి. ఆయన బోధను వినడానికి ప్రజలు ఆయనను వెంబడిస్తున్నారు. సమూహాలు పెరిగిపోతున్నారు, తరువాత మన బైబిలు కథలో మనం దీనిని గురించి నేర్చుకొందాం.

**బైబిలు కథ**

ఒకరోజున ప్రభువైన యేసు గలలియ సరస్సు తీరాన్న నిలిచియున్నాడు. దేవుని వాక్యాన్ని వినడానికి అనేకులు అయన చుట్టూ గుమికూడి యున్నారు. యేసు ఆ సరస్సు తీరాన్న రెండు పడవలను చూశాడు. చేపలు పట్టేవారు వాటిని విడిచి తమ వలలను బాగు చేసుకొంటున్నారు. యేసు ఆ పడవలలో ఒక దానిలోనికి వచ్చాడు. ఆ పడవ సీమోను పేతురుకు చెందినది. పడవను లోనికి పంపించమని ప్రభువు పేతురును అడిగాడు. అప్పుడు ప్రభువైన యేసు ఆ పడవలో కూర్చుని ప్రజలకు బోధించడం ఆరంభించాడు.

యేసు బోధించడం ముగించిన తరువాత ఆయన, "పడవను లోతునకు నడిపించి, చేపలు పట్టడానికి మీ వలలు వేయుడి" అని సీమోనుతో చెప్పాడు.

'ఏలినవాడా, రాత్రి అంతయు మేము ప్రయాసపడితిమి గాని మాకేమియు దొరకలేదు, అయినను నీ మాట చొప్పున వలలు వేతును" అని సీమోను ప్రభువుకు జవాబిచ్చాడు. యేసు చెప్పిన ప్రకారం జాలరులు చేసినప్పుడు వారు అలాగు చేసి విస్తారమైన చేపలు పట్టారు, అందుచేత వారి వలలు పిగిలిపోవుచుండగా వారు వేరొక దోనెలోనున్న తమ పాలివారు వచ్చి తమకు సహాయము చేయవలెనని వారికి సంజ్ఞలు చేశారు. వారు వచ్చి రెండు దోనెలు మునిగిపోయేలా వాటిని చేపలతో నింపారు.

(తరువాత పేజీలో కథ కొనసాగించబడింది)



© 2016 Kids Around the World

6. **పరిశోధన ప్రశ్నలు**

- కథలో నీకు బాగా నచ్చిన భాగం ఏమిటి?
- ఈ కథ అంతటిలో సీమోను పేతురు భావాలు ఏ విధంగా ఉన్నాయని భావిస్తున్నావు? ఈ కథ అంతటిలో ప్రతీ దృశ్యాన్ని గమనించండి, పేతురుకు ఏ విధంగా ఉంటుందో చర్చించండి.
- యేసుతో ఉండడానికి ఎందుకు పేతురు ఇష్టపడడం లేదో నాకు ఆశ్చర్యంగా ఉంది. 'భయపడకుము' అని యేసు ఎందుకు చెప్పాడని మీరు తలస్తున్నారు?
- యెటువంటి సవాలును యేసు పేతురుకు ఇచ్చాడు? దేవుడు ఇప్పుడు నీకు యెటువంటి సవాలును ఇస్తున్నాడు?
- ప్రభువైన యేసుకు వాస్తవంగా ప్రాముఖ్యమైనదేది అని నీవు తలస్తున్నావు?
- పేతురు, యాకోబు, యోహానులు సమస్తాన్ని విడిచిపెట్టి యేసును వెంబడించారు. ప్రభువైన యేసును వెంబడించడంలో దేనిని విడిచిపెట్టడం నీకు కష్టంగా ఉంటుంది? ప్రభువైన యేసును ఏ విధంగా వెంబడిస్తున్నావు?
- ప్రభువైన యేసును గురించి ఆ కథ యేమి చెపుతుంది?

7. **వ్యక్తిగత స్పందన ప్రశ్నలు**:

- ఈ రోజు నేర్చుకొన్న దానిద్వారా దేనిని చెయ్యాలని పరిశుద్ధాత్మ నిన్ను కోరుతున్నట్లు భావిస్తున్నావు?
- ఈ కథను ఈ వారం ఎవరితో పంచుకోబోతున్నావు?

**బైబిలు కథ** (కొనసాగింపు)

జరిగిన దానిని సీమోను చూచినప్పుడు యేసు మోకాళ్ళయెదుట సాగిలపడి "ప్రభువా, నన్ను విడిచి పొమ్ము, నేను పాపాత్ముడనని" చెప్పాడు. వారు తమకు దొరికిన చేపలను బట్టి సీమోనును, అతనితో కూడనున్న వారందరును ఆశ్చర్యపోయారు. యాకోబు, యోహాను, సీమోను పేతురు చేపలు పట్టడంలో పాలివారుగా ఉన్నారు.

ప్రభువైన యేసు సీమోను పేతురుతో, "భయపడకుము, ఇప్పటినుండి నీవు మనుష్యులను పట్టువాడవై యుందువు" అని చెప్పాడు. వారు దోనెలను దరికి చేర్చి సమస్తమును విడిచిపెట్టి ఆయనను వెంబడించిరి.

8. **ముగింపు ఆశీర్వాదం**:

*ప్రభువైన యేసూ, ఈ రోజు కథలోని వ్యక్తులు చేసినట్టు ఈ చిన్నబిడ్డలు నీకు లోబడి, నిన్ను వెంబడించడంలో అధికమైన కోరిక కలిగియుండేలా వీరిని ఆశీర్వదించండి.*



© 2016 Kids Around the World

# యాయీరు కుమార్తె

## లూకా 8 :40-42, 49-56

1. **పునర్విమర్శ**

- గతంలో చెప్పిన 'చేపలు పట్టడంలో అద్భుతం' కథను ఎవరైనా తిరిగి చెపుతారేమో చూడండి.
- దేవుడు వారిని అడిగినప్పుడు దేవునికి వారు ఏ విధంగా లోబడుతున్నారు? .

2. **ప్రారంభం**

   మీరు నిజంగా అనారోగ్యం పాలైన సందర్భం గురించి చెప్పండి.

3. **నేపథ్యం -**

4. **కథను చెప్పండి -**

5. **తిరిగి చెప్పండి**

   **కథ పునర్విమర్శ**: ప్రశ్నలు, ఖాళీలు పూర్తి చెయ్యడం, పొరపాటు పదాలను సరిచెయ్యడం మొదలైనవాటిని వినియోగిస్తూ కథలోనికి వెళ్ళండి. వారి వద్ద బైబిలు ఉన్నట్లయితే వారు మిమ్మల్ని వెంబడించవచ్చు.

   **నటించండి**: కథలోని వ్యక్తులను పిల్లలకు ఒక్కొక్కరికి అప్పగించండి. కథను నాటిక రూపంలో చూపించడానికి ముందు వారు దానిని అభ్యాసం చెయ్యనివ్వండి. పిల్లలందరూ కథా నాటికను ప్రదర్శిస్తుండగా ఒకరిద్దరు పిల్లలు కథను చెప్పేలా చూడండి.

**యేసు చలన చిత్రం – తదనుగుణ భాగం**:

- యేసు చలన చిత్ర పరికరం మీద గమనించండి
- పాఠ్యఅంశంలో ఉన్న క్యూఆర్ ను స్కాన్ చెయ్యండి
- వీడియో లింక్: **https://goo.gl/BZr4bg**

**నేపథ్యం**

ప్రభువైన యేసు అనేక ఆశ్చర్యకార్యాలు చేస్తూ ఉన్నాడు. అనేక రోగాలనుండి ప్రజల్ని బాగు చేస్తున్నాడు. దయ్యాలు మనుష్యులను విడిచివెళ్తున్నాయి.

అయితే అనేకమంది మతనాయకులు యేసు దేవుని నుండి పంపబడినవాడని ఇంకా నమ్మలేదు.

అటువంటి మతనాయకులలో ఒకరిని మనం ఈ రోజు కలుసుకుందాం. ఆయన యేసు వద్దకు ఒక మనవితో వచ్చాడు. ఆయన సునగోగులో పనిచేస్తాడు. సునగోగులో యూదా ప్రజలు ఆరాధన చేస్తారు. దానినే మనం చర్చి లేక దేవాలయం అంటాం.

**బైబిలు కథ**

ప్రభువైన యేసు గలిలయకు తిరిగి వచ్చినప్పుడు, ఒక గొప్ప జనసమూహం అయన కొరకు ఎదురు చూస్తూ ఉన్నారు. ఆయన తిరిగి వచ్చినప్పుడు వారు ఆయనను సంతోషంతో స్వీకరించారు.

అప్పుడు యూదా సమాజ కేంద్రం అధికారి ఒకడు వచ్చాడు. అతని పేరు యాయీరు. అతడు యేసు పాదాల దగ్గర సాగిలపడి "మా ఇంటికి రండి అని మిమ్మును ప్రాధేయపడుతున్నాడు, నాకున్న ఒకే కుమార్తె చనిపోవడానికి సిద్ధంగా ఉంది, ఆమెకు పన్నెండు సంవత్సరాలు" అని అడిగాడు.

యేసు యాయీరు ఇంటికి వెళ్తున్న మార్గంలోనే ఆ సమాజ కేంద్రం అధికారి ఇంటినుండి ఒకడు వచ్చి "మీ కూతురు చనిపోయింది, బోధకుడిని తొందర పెట్టకండి" అని చెప్పాడు. అది విని యేసు అతనితో "భయపడకు! నమ్మకం మాత్రం ఉంచు. అప్పుడామె బాగుపడుతుంది" అని జావాబిచ్చాడు.

(తరువాత పేజీలో కథ కొనసాగించబడింది)



© 2016 Kids Around the World

6. **పరిశోధన ప్రశ్నలు**

- కథలో నీకు బాగా నచ్చిన భాగం ఏమిటి?
- ఈ కథలో ఉన్న వ్యక్తులు ఎవరు?
- ఈ కథలో ఉన్నట్టుగా మిమ్మల్ని మీరు ఊహించుకొంటున్నప్పుడు మీరు ఏమి చూస్తున్నారు? ఏమి వింటున్నారు?
- యాయీరు ఎటువంటి ఎంపికలు చేస్తున్నాడు? యేసును గురించి యేమి నేర్చుకొంటున్నారు? వారు ఇంకా ఏమి చేసియుండవచ్చు? వారు చేసిన యెంపికలను బట్టి వారికి జరిగినదేమిటి?
- యాయీరు కుమార్తె తిరిగి లేచినప్పుడు అక్కడున్న వారిలో యెటువంటి భావోద్రేకాలు ఉన్నాయని మీరు తలస్తున్నారు?
- మీకు, మీ కుటుంబంలో ప్రభువైన యేసు జరిగించిన ఆశ్చర్యకార్యాలను పంచుకోగలరా?
- ప్రభువైన యేసు కేవలం మాట మాత్రం చెప్పవలసి ఉంది. ఆ మాట చెప్పినప్పుడు యాయీరు కుమార్తె తిరిగి లేచింది. నీవు ప్రస్తుతం ఎదుర్కొంటున్న కష్టమైన పరిస్థితులలో యేసు యెటువంటి మాట పలకాలని నీవు కోరుతున్నావు?
- ప్రభువైన యేసు ...................... అని నేను ఈ కథ ద్వారా నేర్చుకొన్నాను.

7. **వ్యక్తిగత స్పందన ప్రశ్నలు**:

- ఈ రోజు నేర్చుకొన్న దానిద్వారా పరిశుద్ధాత్మ నన్ను .......................... చేయాలని కోరుతున్నట్లు భావిస్తున్నాను.
- ఈ రోజు కథలో ఉన్న యాయీరు వలే నీవు కూడా ఆయన కథలో భాగంగా ఉండాలని దేవుడు నీ విషయంలో కోరుతున్నాడు. ఆయన కథలో భాగంగా ఉండాలని నీవు ఏ విధంగా తలస్తున్నావు?
- ఈ కథను ఈ వారం ఎవరితో పంచుకోబోతున్నావు?

**బైబిలు కథ** (కొనసాగింపు)

యాయీరు ఇంటికి యేసు వచ్చినప్పుడు ఆయన పేతురునూ యాకోబునూ యోహానునూ ఆ అమ్మాయి తల్లిదండ్రులనూ తప్ప ఎవరినీ లోపరికి రానివ్వలేదు.

ఆ అమ్మాయిని గురించి అక్కడివారంతా ఏడుస్తూ రోదనం చేస్తూ ఉన్నారు. ఆయన "ఏడవకండి. ఆమె చనిపోలేదు. నిద్రపోతూ ఉంది" అన్నాడు.

ఆమె చనిపోయిందని తెలిసి వారు నవ్వి ఆయనను వేళాకోళం చేశారు. ఆయన వారందరిని బయటికి పంపివేసి ఆమె చేయి తన చేతిలోనికి తీసుకొని ' 'చిన్నదానా! లెమ్ము! ఆమెకు తన ఆత్మ తిరిగి వచ్చి ఆమె వెంటనే లేచింది.

ఆమెకు తినడానికి ఏదైనా పెట్టాలని చెప్పాడు. ఆమె తల్లిదండ్రులకు ఎంతో విస్మయం కలిగింది. కానీ జరిగినది ఎవరికీ చెప్పకండని ఆయన వారిని ఆదేశించాడు.

8. **ముగింపు ఆశీర్వాదం**:

*ప్రభువైన దేవా, యేసులో ఉన్న సమృద్ధియైన జీవం కోసం నీకు వందనాలు. నీ సంతోషంతోనూ, ఆనందంతోనూ, సమృద్ధియైన జీవంతోనూ ప్రతీ బిడ్డను ఆశీర్వదించండి. మీరు మాకిచ్చిన సమస్తమైన మంచిదానిని శత్రువు దొంగిలించకుండా సహాయం చెయ్యండి.* (యోహాను 10:10 వచనం చదవండి.)



© 2016 Kids Around the World

# పాపాత్మురాలైన స్త్రీ క్షమించబడింది

## లూకా 7 :36-48

1. **పునర్విమర్శ**

   ఈ పాఠ్యాంశాల క్రమంలో అనేకమైన కథలు మనం చెప్పాం. వాటిలో ఏ కథలు మీ గుంపు పిల్లలకు ఇష్టమైన కథలుగా ఉన్నాయి? వాటిని వారు చెప్పగలిగితే ఆ కథలను తిరిగి చెప్పనివ్వండి.

2. **ప్రారంభం**

   ఎవరినైనా గౌరవించాలన్నా వారిని ఘనపరచాలన్నా ఏ విధంగా చేస్తారు?

3. **నేపథ్యం -**

4. **కథను చెప్పండి -**

5. **తిరిగి చెప్పండి**

   కథ పునర్విమర్శ: ప్రశ్నలు, ఖాళీలు పూర్తి చెయ్యడం, పొరపాటు పదాలను సరిచెయ్యడం మొదలైనవాటిని వినియోగిస్తూ కథలోనికి వెళ్ళండి. వారి వద్ద బైబిలు ఉన్నట్లయితే వారు మిమ్మల్ని వెంబడించవచ్చు.

   **పాంటోమైమ్**: పిల్లలందరినీ అనేక చిన్న చిన్న గుంపులుగా తయారు చెయ్యండి. ఒక గుంపువారు కథలోని మొదటి భాగాన్ని మాటలు లేకుండా నటించనీయండి. వారు చేస్తున్న దానిని మరొక గుంపువారు చెప్పాలి. తరువాత గుంపువారు కథలోని మరొక భాగాన్ని నటించి చూపించాలి, జరుగుతున్నదానిని మిగిలిన గుంపుల వారు చెప్పాలి. కథ అంతా చెప్పేంత వరకూ ఆ విధంగా చేయించండి. గుంపుల వారు తాము చెయ్యాల్సిన భాగాన్ని మరచిపోతే కథను వారికి జ్ఞాపకం చెయ్యండి.

**యేసు చలన చిత్రం – తదనుగుణ భాగం**:

- యేసు చలన చిత్ర పరికరం మీద గమనించండి
- పాఠ్యఅంశంలో ఉన్న క్యుఆర్ ను స్కాన్ చెయ్యండి
- వీడియో లింక్: **https://goo.gl/brPZQF**

**నేపథ్యం**

ప్రభువైన యేసు ఈ భూమి మీద నివసిస్తున్నప్పుడు ఎవరైనా మీ ఇంటికి వచ్చినప్పుడు వారిని చాలా గౌరవంగా చూచే ఆచారం ఉండేది.

వారిని సాదరంగా ఆహ్వానించాలి, వారు ఇంటిలోనికి ప్రవేశించేటప్పుడు మురికితో ఉన్న వారి పాదాలను శుభ్రపరచుకొనేలా మీరు చూడాలి. ఈ పనులు మీరు చెయ్యని పక్షంలో మీరు వారి పట్ల అగౌరభావాన్ని చూపిస్తున్నట్లుగా అనిపిస్తుంది.

మీరు తెలుసుకోవాల్సిన ఇతర సంగతులు– దేవుని మాటలు విని, దేవుని పక్షంగా మాట్లాడే వ్యక్తి ప్రవక్త. అయితే క్షమించువాడు దేవుడు మాత్రమే.

**బైబిలు కథ**

ఒక మతసంబంధమైన పరిసయ్యుడు ప్రభువైన యేసును తన ఇంట్లో భోజనానికి రమ్మని ఆహ్వానించాడు. అందుచేత యేసు ఆ పరిసయ్యుని ఇంటిలోనికి వెళ్ళి భోజనానికి కూర్చున్నాడు. ఆ సంగతి తెలిసి ఆ ఊరిలో పాపంలో జీవిస్తున్న ఒక స్త్రీ విని, చలువరాతి బుడ్డితో అత్తరు అక్కడికి తీసుకొని వచ్చింది. ఆమె యేసు వెనుకవైపు పాదాలదగ్గర నిలుచుండి ఏడుస్తూ ఉంది.

ఆమె తన కన్నీళ్ళతో ఆయన పాదాలను తుడుస్తుంది, తన తల వెంట్రుకలతో ఆయన పాదాలను తుడిచి ముద్దు పెట్టుకొని వాటికి ఆ అత్తరు పూసింది. ఆయనను ఆహ్వానించిన ఆ మతాధికారి అదంతా చూచి లోలోపల ఇలా అనుకొన్నాడు, “ఒకవేళ ఆ మనిషి ప్రవక్త అయితే తనను ముట్టుకొన్నది ఎవరో, ఆమె ఏలాంటిదో తెలుసుకొని ఉండేవాడే. ఈమె పాపంలో బ్రతికేది.”

(తరువాత పేజీలో కథ కొనసాగించబడింది)



© 2016 Kids Around the World

6. **పరిశోధన ప్రశ్నలు**

- కథ చెపుతున్నప్పుడు కథలో నీకు బాగా ఆశ్చర్యాన్ని కలిగించిన సందర్భం ఏది?
- ఈ కథ అంతటిలో ఏ భాగం నీకు బాగా నచ్చింది?
- ఈ కథలోని స్త్రీ పేరు చెప్పకపోవడం నాకు చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది?
- ఆ స్త్రీ చెయ్యకూడని కార్యాలను చేస్తున్నప్పటికీ ప్రభువైన యేసు ఆమెను క్షమించడం నాకు చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.
- ప్రభువైన యేసు నన్ను ……………………… విషయంలో నన్ను క్షమించాలని నేను కోరుతున్నాను.
- ప్రభువైన యేసు నన్ను క్షమించాలని ఎందుకు కోరుతున్నాడో నాకు ఆశ్యర్యాన్ని కలిగిస్తుంది. (ప్రభువైన యేసు అనుచరునిగా ఉండడం మీ సమాజంలో సంస్కృతి పరంగా సరియైనదేనని వివరించడానికి ఇది మంచి సమయం)
- ఈ కథలో దేవుని గురించి ……………………… అని నేర్చుకొన్నాను. ఆయనను ప్రేమించడంలోనూ, ఆయన కొరకు జీవించడంలోనూ ఆ వాస్తవం ఎటువంటి ప్రభావాన్ని చూపిస్తుంది?

7. **వ్యక్తిగత స్పందన ప్రశ్నలు**:

- ఈ రోజు కథలో ఉన్న స్త్రీ వలే దేవుని కథలో నీవు భాగంగా ఉండాలని దేవుడు కోరుతున్నాడు. దేవుని కథలో నీవు ఒక భాగంగా ఉండాలని దేవుడు నిన్ను కోరుతున్నాడని నీవు ఏ విధంగా తలస్తున్నావు?
- ఈ కథను ఈ వారం ఎవరితో పంచుకోబోతున్నావు?

**బైబిలు కథ** (కొనసాగింపు)

అతని తలంపుకు జవాబిస్తూ యేసు అతనితో “సీమోనూ! నీతో ఒక మాట చెప్పాలి” అన్నాడు. అతడు “బోధకుడా చెప్పండి.” అని అడిగాడు.

యేసు అన్నాడు, “అప్పిచ్చేవాడొకడు ఇద్దరికి అప్పు పెట్టాడు. వారిలో ఒకడు అయిదు వందల వెండి నాణేలు బాకీ ఉన్నాడు, మరొకడు యాభై వెండి నాణేలు బాకీ ఉన్నాడు. అప్పు తీర్చడానికి వారి దగ్గర ఏమీ లేకపోయింది. గనుక అతడు వారిద్దరినీ క్షమించాడు. అందుచేత అతడంటే ఆ ఇద్దరిలో ఎవరికి ఎక్కువ అభిమానం?”

“అతడు ఎవడిని ఎక్కువ క్షమించాడో అతడే అని నాకు తోచుచున్నది” అని సీమోను జవాబిచ్చాడు. ఆయన అతనితో “నీ నిర్ణయం సరిగానే ఉంది” అన్నాడు. అప్పుడాయన ఆ స్త్రీ వైపు తిరిగి, సీమోనుతో ఇలా అన్నాడు, “ఈ స్త్రీని చూస్తున్నావా? నేను నీ ఇంటికి వచ్చాను గానీ కాళ్ళు కడుక్కోవడానికి నీవు నీళ్ళివ్వలేదు. ఆమె అయితే తన కన్నీళ్ళతో నా పాదాలు తడిపి తన తల వెంట్రుకలతో తుడిచింది. నీవు నన్ను ముద్దు పెట్టుకోలేదు గాని నేను లోపలికి వచ్చినప్పటినుంచి ఈమె నా పాదాలు ముద్దు పెట్టుకోవడం మానలేదు.

నీవు నూనెతో నా తల అంటలేదు గానీ ఆమె నా పాదాలను అత్తరుతో అంటింది. అందుచేత నీతో నేను చెప్పేదేమంటే, ఈమె అనేక పాపాలకు క్షమాపణ దొరికింది. ఎందుకంటే ఈమె ప్రేమ అధికమైనది. కానీ కొద్ది విషయంలో క్షమాపణ పొందిన వ్యక్తికి కొద్ది ప్రేమ మాత్రమే ఉంటుంది.”

అప్పుడు యేసు ఆమెతో “నీ పాపాలకు క్షమాపణ దొరికింది” అన్నాడు.

8. **ముగింపు ఆశీర్వాదం**:
*ప్రభువైన యేసూ, మీరు మమ్మల్ని క్షమించిన విధంగా క్షమించే హృదయం, ప్రేమించే హృదయం ఆ చిన్నబిడ్డలు కలిగియుండేలా వీరిని ఆశీర్వదించండి. ఇతరులను ఆశీర్వదించే హృదయంతో వీరిని దీవించండి.* (కొలస్సీ 3:13–14 వచనం చదవండి.)



© 2016 Kids Around the World

# యేసు తుఫానును నిమ్మళపరచడం

## లూకా 8 :22-25

1. **పునర్విమర్శ**

- గతంలో చెప్పిన కథను ఎవరైనా తిరిగి చెపుతారేమో చూడండి.
- గతంలో మనం చెప్పుకున్న కథలను మరొకరితో పంచుకొన్న వారు మీలో ఉన్నారా?
- గతించిన వారములలో పరిశుద్ధాత్మ నడిపింపుకు మీరు ఏ విధంగా స్పందించారు? .

2. **ప్రారంభం**

మీరు నిజంగా ఒక పెద్ద తుఫానులో చిక్కుకున్న సందర్భం గురించి పంచుకోండి.

3. **నేపథ్యం -**

4. **కథను చెప్పండి -**

5. **తిరిగి చెప్పండి**

**కథ పునర్విమర్శ**: ప్రశ్నలు, ఖాళీలు పూర్తి చెయ్యడం, పొరపాటు పదాలను సరిచెయ్యడం మొదలైనవాటిని వినియోగిస్తూ కథలోనికి వెళ్ళండి. వారి వద్ద బైబిలు ఉన్నట్లయితే వారు మిమ్మల్ని వెంబడించవచ్చు.

**కథల పుస్తకాలు**: కథల పుస్తకంలోని పటాలు, పదాల ద్వారా చిన్నబిడ్డలు కథను తిరిగి చెపుతారు. ఆ విధంగా చిన్నబిడ్డలు ఒక కథను చెప్పగలుగునట్లు అదనపు వనరుల పేజీని చూడండి.

**యేసు చలన చిత్రం - తదనుగుణ భాగం**:

- యేసు చలన చిత్ర పరికరం మీద గమనించండి
- పాఠ్యఅంశంలో ఉన్న క్యుఆర్ ను స్కాన్ చెయ్యండి
- వీడియో లింక్: **https://goo.gl/G8raUU**

**నేపథ్యం**

ప్రభువైన యేసు ఒక ఉపమానాన్ని చెప్పాడు. దానిని ప్రజలు నేర్చుకొనే ఒక మంచి పాఠం ఉంది. విశ్వాసం గురించి, దేవునిని విశ్వసించడం గురించి యేసు ఉపమానాలను చెప్పాడు. తరువాత ఆ ఉపమానాలను తన శిష్యులకు వివరించేవాడు. ఆ రాత్రి యేసు తన శిష్యులు సముద్రాన్ని దాటేలా ఒక పడవలోనికి ప్రవేశించారు.

**బైబిలు కథ**

ఒకానొక రోజున యేసు తన శిష్యులతో పాటు పడవ ఎక్కి వారితో "సరస్సు అవతలి ఒడ్డుకు వెళ్దాం పదండి" అన్నాడు. వారు పడవను సరస్సులోనికి త్రోసి బయలుదేరారు. వారు పడవ నడుపుతూ ఉన్నప్పుడు ఆయన నిద్రపోయాడు. ఇంతలో సరస్సుమీదికి తుఫాను వచ్చింది. వారు ఉన్న పడవ నీళ్ళతో నిండిపోతూ ఉంది. వారు అపాయంలో చిక్కుకున్నారు.

కనుక వారు అయన దగ్గరకు వచ్చి ఆయనను మేల్కొలిపి "బోధకుడా, బోధకుడా, మేము నశించిపోతున్నాము" అన్నారు. ఆయన లేచి గాలినీ ఉప్పెననూ మందలించాడు. అవి నిమ్మళమయ్యాయి. అంతి ప్రశాంతమైపోయింది. అప్పుడాయన వారితో "మీ విశ్వాసం ఎక్కడ?" అన్నాడు. .

శిష్యులు భయపడుతూ ఎంతో ఆశ్చర్యపోతూ "ఈయన గాలికీ నీళ్ళకూ ఆజ్ఞ జారీ చేస్తే అవి లోబడుతున్నాయే! ఈయన ఎవరో!" అని ఒకనితో ఒకడు చెప్పుకొన్నారు.

(తరువాత పేజీలో కథ కొనసాగించబడింది)



© 2016 Kids Around the World

6. **పరిశోధన ప్రశ్నలు**

- ఈ కథ అంతటిలో ఏ భాగం నీకు బాగా నచ్చింది?
- కథ చెపుతున్నప్పుడు కథలో నీకు బాగా ఆశ్చర్యాన్ని కలిగించిన సందర్భం ఏది?
- నీవు ఆ పడవలో ఉంటే నీవు ఏ విధంగా స్పందిస్తావు?
- ప్రభువును నిద్రనుండి లేపడానికి ముందు ఎంత సమయం తీసుకొన్నావు?
- "ప్రభువును నిద్రలేపాల్సిన" సమయం, ఆయన సహాయాన్ని పొందుకొనే పరిస్థితి నీ జీవితంలో ఎప్పుడైనా ఎదురయ్యిందా?
- నిన్ను నిజంగా భయపెట్టిన సంగతులు ఏమిటి?
- దేవుడు నాతో ఉంటే, ఆయన నాతో ఏమి చెప్పాలని కోరుకుంటాడో అని నాకు ఆశ్చర్యంగా ఉంది.
- నా జీవితంలోని తుఫానులను ఆయన ఏ విధంగా నిమ్మళపరుస్తాడో ఆశ్చర్యంగా ఉంది.

7. **వ్యక్తిగత స్పందన ప్రశ్నలు**:

- ఈ రోజు నేర్చుకొన్న దానిద్వారా నీవు ఏమి చెయ్యాలని నీ విషయంలో దేవుడు కోరుతున్నాడు అని నీవు తలస్తున్నావు?
- ఈ రోజు నేర్చుకొన్న కథను నీవు ఎవరితో పంచుకొంటావు?

**బైబిలు కథ** (కొనసాగింపు)

8. **ముగింపు ఆశీర్వాదం**:

*ప్రభువైన యేసూ, మాకున్న సమస్యలు, ప్రశ్నలతో ఎప్పుడైనా నీ దగ్గరకు రాగలుగుతున్నందుకు నీకు వందనాలు.*



© 2016 Kids Around the World

# యేసు
# 5000 మందికి ఆహారం పెట్టడం
## లూకా 9 :10-17

1. **పునర్విమర్శ**

- గతంలో చెప్పిన కథను ఎవరైనా తిరిగి చెపుతారేమో చూడండి. చిన్నబిడ్డలు కథను ఒక క్రమంలో చెపుతున్నారో లేదో గమనించండి. ఏ కథను వారు ఎక్కువగా ఇష్టపడుతున్నారో చూడండి? ఎందుకు?

2. **ప్రారంభం**

   మీరు ఎప్పుడైనా మీ మధ్యాహ్నభోజనాన్ని ఎవరికైనా ఇచ్చారా? లేక కొంత డబ్బును ఇతరులకు ఇచ్చారా? ఎందుకు?

3. **నేపథ్యం –**

4. **కథను చెప్పండి –**

5. **తిరిగి చెప్పండి**

   **కథ పునర్విమర్శ**: ప్రశ్నలు, ఖాళీలు పూర్తి చెయ్యడం, పొరపాటు పదాలను సరిచెయ్యడం మొదలైనవాటిని వినియోగిస్తూ కథలోనికి వెళ్ళండి. వారి వద్ద బైబిలు ఉన్నట్లయితే వారు మిమ్మల్ని వెంబడించవచ్చు.

   **చేతి కదలికలు**: కథను చెపుతుండగా కథలోని వివిధ సంఘటనలను చిన్నబిడ్డలు తమ చేతి కదలికల ద్వారా చూపించనివ్వండి. తరువాత ప్రతీ విద్యార్థి ఒక భాగస్వామిని ఎంపిక చేసుకొని ఒకరికొకరు చేతి కదలికల ద్వారా కథను చెప్పుకోనివ్వండి.

**యేసు చలన చిత్రం – తదనుగుణ భాగం**:

- యేసు చలన చిత్ర పరికరం మీద గమనించండి
- పాఠ్యఅంశంలో ఉన్న క్యుఆర్ ను స్కాన్ చెయ్యండి
- వీడియో లింక్: **https://goo.gl/6Mih4b**

**నేపథ్యం**

ప్రభువైన యేసు ప్రజలకు బోధిస్తున్నాడు, అనేకమైన అద్భుతాలు చేస్తున్నాడు. ప్రజలను ఆరోగ్యవంతులనుగా చేస్తున్నాడు, దయ్యాలను వదలగొడుతున్నాడు. ప్రజలు ఆయన బోధలను ఇష్టపడుతున్నారు. ఇప్పుడు ఆయన తన శిష్యులనుండి కొంత సమయం ఒంటరిగా ఉండడానికి ప్రయత్నిస్తున్నాడు. ఈ శిష్యులు ఆయనను అనుసరించడానికి ఆయన ఎంపిక చేసుకొన్నవారు. ప్రజల సమూహం ఇంకా ఆయన ఎక్కడికి వెళ్తున్నాడో చూస్తున్నారు.

**బైబిలు కథ**

ప్రభువైన యేసు తన శిష్యులను తనతో పాటు ఒంటరిగా ఉండడానికి బయటికి తీసుకొని వెళ్ళాడు. అయితే ప్రభువు ఎక్కడ ఉన్నాడో ప్రజలకు తెలిసింది. వారు ఆయనను వెంబడించారు.

ఆయన వారిని స్వాగతించాడు, దేవుని రాజ్యం గురించి వారితో సంభాషించాడు, స్వస్థత కావలసినవారిని బాగు చేశాడు.

మధ్యాహ్న సమయంలో పన్నెండుమంది శిష్యులు ఆయన వద్దకు వచ్చి ఇలా అన్నారు, “మనం ఉన్నది నిర్జన స్థలం. ఈ జన సమూహం చుట్టుపట్ల గ్రామాలకూ పల్లెసీమకూ వెళ్ళి బస చేయడానికీ తినుబండారాలు చూచుకోడానికీ వారిని పంపించండి.” అయితే ఆయన వారితో “మీరే వారికి ఆహారం పెట్టండి” అన్నాడు.

(తరువాత పేజీలో కథ కొనసాగించబడింది)



© 2016 Kids Around the World

6. **పరిశోధన ప్రశ్నలు**

- ఈ కథ అంతటిలో ఏ భాగం నీకు బాగా నచ్చింది?
- ఈ కథలో ఉన్న వేరు వేరు వ్యక్తులు ఎవరు? వారు ఒక్కొక్కరు చేసిన ఎంపికలు ఏమిటి? ఇంకా వారు ఏమి చేసియుండవలసింది? వారు చేసిన ఎంపికలను బట్టి ఏమి జరిగింది?
- ఈ కథలోని వ్యక్తుల్లా నీవు ఉండాల్సివస్తే ఎవరిలా ఉండాలని ఎక్కువగా కోరుకుంటావు? నీకు ఎటువంటి భావోద్రేకాలు ఉంటాయి?
- నీవు ఫిలిప్పువి అని ఊహించుకో. ప్రభువైన యేసుకు ఏ విధంగా స్పందిస్తావు?
- ప్రభువైన యేసుకు సహాయం చెయ్యడంలో ఆ బాలుడు ఏమి ఇవ్వాల్సి వచ్చింది? ఇతరులకు సహాయం చెయ్యడానికి నీవు వేటిని వినియోగించాలని దేవుడు నిన్ను కోరుతున్నాడు?
- తనను సేవించడంలో దేవుడు వినియోగించుకొనేలా నీవు బాగా చెయ్యగలిగినది ఏమిటి?
- ఈ కథలో దేవుని గురించి ........................... అని నేర్చుకొన్నాను.

7. **వ్యక్తిగత స్పందన ప్రశ్నలు**:

- ఈ రోజు కథలో నీవు నేర్చుకొన్నదానిని బట్టి నీవు ఏమి చెయ్యాలని దేవుడు కోరుతున్నాడు? ఆయన కథలో నీవు భాగంగా ఉండాలని దేవుడు కోరుతున్నట్టు ఏ విధంగా తలస్తున్నావు?
- ఈ కథను ఈ వారం ఎవరితో పంచుకోబోతున్నావు?

**బైబిలు కథ** (కొనసాగింపు)

"మన దగ్గర ఈ బాలుడినుండి ఉన్నది అయిదు రొట్టెలు రెండు చేపలూ, మరేమీ లేదు, ఈ ప్రజలందరికీ కావలసిన ఆహారాన్ని కొనడానికి ఒక సంవత్సరకాలం పని చేస్తే వచ్చే జీతం అవసరం" అని వారు చెప్పారు. ఎందుకంటే అక్కడ దాదాపు ఐదువేల మంది పురుషులు ఉన్నారు. యేసు తన శిష్యులతో "వారిని గుంపులుగా ఒక్కొక్క గుంపులో యాభైమంది ప్రకారం కూర్చోబెట్టండి" అన్నాడు. అలాగే వారు వారందరినీ కూర్చోబెట్టారు.

అయన ఆ అయిదు రొట్టెలూ రెండు చేపలూ చేతపట్టుకొని ఆకాశం వైపు తలెత్తి చూస్తూ ఆహారం కోసం దేవునికి కృతజ్ఞతలు చెల్లించాడు.

అప్పుడు ఆయన వాటిని దీవించి విరిచి ప్రజలకు అందివ్వడానికి తన శిష్యులకు ఇచ్చాడు. వారందరూ తిని తృప్తి పొందారు. మిగిలిన వాటిని వారు పోగు చేశారు, అవి పన్నెండు గంపులు నిండాయి.

8. **ముగింపు ఆశీర్వాదం**:

*ప్రభువైన యేసూ, నీవు మాకు ఎంతగానో దయచేశావు. ఇతరులు అవసరంలో ఉన్నప్పుడు వారికి సహాయం చెయ్యగలిగేలా ప్రతి ఒక్కరికీ సహాయం చెయ్యండి. సంతోషంగా ఇచ్చేవారిని నీవు ప్రేమిస్తున్నావు. మేము ఇతరులకు సహాయం చేస్తున్నప్పుడు నీవు మమ్మును దీవిస్తున్నందుకు నీకు వందనాలు.* (అపొస్తలులకార్యములు 2:44 చదవండి.)


© 2016 Kids Around the World

# బర్తిమయిని స్వస్థపరచడం

## లూకా 18 :35-43

1. **పునర్విమర్శ**

- గతంలో మనం నేర్చుకున్న కథలను ఇతరులతో పంచుకొన్నారని నమ్ముతున్నాను.
- అది ఎలా జరిగింది? ఇతర వ్యక్తుల స్పందన ఏ విధంగా ఉంది?

2. **ప్రారంభం**

   మీకు జరుగగల్గిన దారుణమైన పరిస్థితి ఏది అని మీరు తలస్తున్నారు: మీరు చెయ్యనిదాని కోసం మీరు నింద పొందడం లేక పేరు పొందడం?

3. **నేపథ్యం -**

4. **కథను చెప్పండి -**

5. **తిరిగి చెప్పండి**

   **కథ పునర్విమర్శ**: ప్రశ్నలు, ఖాళీలు పూర్తి చెయ్యడం, పొరపాటు పదాలను సరిచెయ్యడం మొదలైనవాటిని వినియోగిస్తూ కథలోనికి వెళ్ళండి. వారి వద్ద బైబిలు ఉన్నట్లయితే వారు మిమ్మల్ని వెంబడించవచ్చు.

   **క్రమంలోనికి రావడం**: కథను చెపుతుండగా కథలోని వివిధ సంఘటనలను చిన్నబిడ్డలు తమ కాగితాలలో రాయండి. ప్రతీ చిన్నబిడ్డకు ఒక కాగతాన్ని ఇవ్వండి. కథ ప్రకారంగా వాటిని ఒక క్రమంలో ఉంచనివ్వండి.

**యేసు చలన చిత్రం – తదనుగుణ భాగం**:

- యేసు చలన చిత్ర పరికరం మీద గమనించండి
- పాఠ్యఅంశంలో ఉన్న క్యుఆర్ ను స్కాన్ చెయ్యండి
- వీడియో లింక్: **https://goo.gl/CVLRdf**

**నేపథ్యం**

ఒకరిమీద కనికరం కలిగియుండడం అంటే మీరు ఆ వ్యక్తిమీద కరుణను, జాలిని చూపించడం అని అర్థం.

ఈ కథలో ప్రభువైన యేసును దావీదు కుమారుడు అని పిలుస్తారు. అంటే ప్రజలను వారి పాపాలనుండి రక్షించడానికి దేవుడు ఆయనను పంపించాడని వారు నమ్మారు. పాపాలు అంటే మనం చేసే చెడు పనులు, అవి దేవుణ్ణి అగౌరపరుస్తాయి, దేవునికి సంతోషాన్ని కలిగించవు.

**బైబిలు కథ**

ప్రభువైన యేసు యెరికో పట్టణానికి దగ్గరగా వస్తూ ఉన్నప్పుడు దారి ప్రక్కన  గుడ్డివాడు కూర్చుని బిచ్చమడుక్కొంటూ ఉన్నాడు. జన సమూహం అటువైపు వెళ్ళిపోతున్న చప్పుడు విని "ఏమిటి ఇదంతా?" అని అడిగాడు. నజరేతువాడైన యేసు అటువైపు వెళ్తున్నాడని ఎవరో అతనికి తెలిపారు.

అప్పుడతడు "యేసూ! దావీదు కుమారా! నా మీద దయ చూపండి!" అని కేకలు వేశాడు.

ముందు నడుస్తున్నవారు ఊరుకోమంటూ అతణ్ణి గద్దించారు. అయితే అతడు మరీ ఎక్కువగా "దావీదు కుమారా! నా మీద దయ చూపండి!" అని కేకలు పెట్టాడు. యేసు ఆగి అతణ్ణి తన దగ్గరకు తీసుకురమ్మని ఆదేశించాడు. అతడు దగ్గరకు వచ్చినప్పుడు ఆయన "నీ కోసం నేనేమి చేయాలని కోరుతున్నావు?" అని అతణ్ణి అడిగాడు. అతడు "ప్రభూ, నేను చూపుపొందాలని కోరుతున్నాను" అన్నాడు. యేసు అతనితో "చూపు పొందు! నీ నమ్మకం నిన్ను బాగు చేసింది" అన్నాడు.

వెంటనే అతడు చూపు పొందాడు. దేవుణ్ణి కీర్తిస్తూ ఆయన వెంట వచ్చాడు. అది చూచి ప్రజలంతా దేవుణ్ణి స్తుతించారు.



© 2016 Kids Around the World

6. **పరిశోధన ప్రశ్నలు**

- ఈ కథ చెపుతున్నప్పుడు నీవు ఏమి ఊహించావు? నీవు దేనినైనా విన్నావా? నీవు ఏమి చూడగల్గావు?
- ఈ కథలో ఉన్న వేరు వేరు వ్యక్తులు ఎవరు? వారు ఒక్కొక్కరు చేసిన ఎంపికలు ఏమిటి? ఇంకా వారు ఏమి చేసియుండవలసింది? వారు చేసిన ఎంపికలను బట్టి ఏమి జరిగింది?
- నీవు ఈ కథలోని బర్తిమయివైతే నీకు చూపు తిరిగి వచ్చినప్పుడు ఏ విధంగా భావిస్తావు? యేసుతో తాను పలికిన మాటలను గురించి నాకు ఆశ్చర్యంగా ఉంది.
- దేవుడు ఈ వృత్తాంతాన్ని బైబిలు గ్రంథలో ఎందుకు ఉంచాడో ఆశ్చర్యంగా ఉంది.
- ప్రభువైన యేసుకు నిలిచి నీకు సహాయం చెయ్యడానికి యేసుకు ఎటువంటి ప్రార్థన కేక వేస్తావు?
- ఈ కథలో దేవుని గురించి ..........................
  అని నేర్చుకొన్నాను.
  తనను సేవించడంలోనూ, ఆయనను ప్రేమించడంలోనూ ఈ సత్యం నీలో ఎటువంటి మార్పును తీసుకొనివస్తుంది?

7. **వ్యక్తిగత స్పందన ప్రశ్నలు**:

- ఈ రోజు కథలో నీవు నేర్చుకొన్నదానిని బట్టి నీవు ఏమి చెయ్యాలని దేవుడు కోరుతున్నాడు? ఆయన కథలో నీవు భాగంగా ఉండాలని దేవుడు కోరుతున్నట్టు ఏ విధంగా తలస్తున్నావు?
- ఈ కథను ఈ వారం ఎవరితో పంచుకోబోతున్నావు?

**బైబిలు కథ** (కొనసాగింపు)

8. **ముగింపు ఆశీర్వాదం**:
*తండ్రియైన దేవా! నీ ఆదరణతో ఈ చిన్నబిడ్డలను ఆశీర్వదించండి. నీ స్వరాన్ని విని దాని ద్వారా వారు ఆదరణ పొందేలా సహాయం చెయ్యండి. వారు నిన్ను వెంబడించేలా సహాయం చెయ్యండి.* (యెషయా 30:19 చదవండి.)



© 2016 Kids Around the World

# ప్రభువైన యేసు
# జక్కయ్య
## లూకా 19 :1-10

1. **పునర్విమర్శ**

- గతించిన వారంలో ఏ యే విధాలుగా దేవుణ్ణి వెంబడించగలిగావు?
- గతించిన వారాలలో నీ వ్యక్తిగత స్పందనలు ఏ విధంగా ఉన్నాయి?
- దేవుడు వారిని అడిగిన ప్రకారం వారు ఏ విధంగా ఆయనకు విధేయత చూపారు? ఆయనను నమ్మారు?

2. **ప్రారంభం**

నీవు ఒంటరిగా ఉన్నావని తలంచిన సమయం గురించి పంచుకోండి.

3. **నేపథ్యం** -

4. **కథను చెప్పండి** -

5. **తిరిగి చెప్పండి**

**కథ పునర్విమర్శ**: ప్రశ్నలు, ఖాళీలు పూర్తి చెయ్యడం, పొరపాటు పదాలను సరిచెయ్యడం మొదలైనవాటిని వినియోగిస్తూ కథలోనికి వెళ్ళండి. వారి వద్ద బైబిలు ఉన్నట్లయితే వారు మిమ్మల్ని వెంబడించవచ్చు.

**కథ నాటికను చూపించండి**: కథను కథలోని వివిధ పాత్రలను చిన్నబిడ్డలకు ఇవ్వండి. వారు అభ్యాసం చెయ్యడానికి వారికి తగినంత సమయాన్ని ఇవ్వండి. దానిని నటిస్తూ కథను తిరిగి చెప్పేలా వారిని ప్రోత్సహించండి.

**యేసు చలన చిత్రం - తదనుగుణ భాగం**:

- యేసు చలన చిత్ర పరికరం మీద గమనించండి
- పాఠ్యఅంశంలో ఉన్న క్యుఆర్ ను స్కాన్ చెయ్యండి
- వీడియో లింక్: **https://goo.gl/B3o9qb**

**నేపథ్యం**

ప్రభువైన యేసు యెరూషలేముకు ప్రయాణం అవుతూ యెరికో అనే పట్టణాన్ని చివరిసారిగా దర్శించాడు. అక్కడ అనేకమంది ప్రజలు ఉన్నారు. అయితే ఒక వ్యక్తికి మాత్రం యేసును చూడడానికి చాలా కష్టం అవుతుంది. అతడేమి చేశాడో మనం ఇప్పుడు చూద్దాం.

**బైబిలు కథ**

ప్రభువైన యేసు యెరికోలో ప్రవేశించి దాని గుండా వెళ్తూ ఉన్నాడు. అక్కడ జక్కయ్య అనే మనిషి ఉండేవాడు. అతడు ఒక ప్రధాన సుంకం వాడు. అతడు ఆస్తిపరుడు. యేసు ఎవరో అని చూడడానికి ప్రయత్నించాడు గాని జన సమూహం కారణంగా చూడలేకపోయాడు. ఎందుకంటే అతడు పొట్టివాడు.

యేసును ఎలాగైనా చూద్దామని ఆయన ఆ వైపే వస్తున్నాడని తెలిసి ముందుకు పరుగెత్తి మేడి చెట్టు ఎక్కాడు. యేసు ఆ చోటికి వచ్చినప్పుడు తలెత్తి అతణ్ణి చూచి అతనితో "జక్కయ్యా! త్వరగా దిగిరా! ఈ వేళ నేను నీ ఇంట్లో ఉండాలి!" అన్నాడు.

జక్కయ్య అప్పుడే త్వరగా చెట్టు దిగి సంతోషంతో ఆయనను స్వీకరించాడు. ఇది చూచి జనమంతా "పాపి అయిన మనిషి ఇంటికి అతిథిగా వెళ్ళాడేమిటి ఈయన!" అంటూ గొణగసాగారు.

(తరువాత పేజీలో కథ కొనసాగించబడింది)



© 2016 Kids Around the World

6. **పరిశోధన ప్రశ్నలు**

- ఈ కథ అంతటిలో ఏ భాగం నీకు బాగా నచ్చింది?
- యేసు మీ ఇంటికి వస్తానని అడిగినప్పుడు నీవు ఏ విధంగా స్పందిస్తావు? అప్పుడు నీకు ఏమినిపిస్తుంది? అయన అక్కడ ఉన్నప్పుడు నీవు ఏమి చేస్తావు?
- ఈ కథలో ఉన్న వేరు వేరు వ్యక్తులు ఎవరు? వారు ఒక్కొక్కరు చేసిన ఎంపికలు ఏమిటి? ఇంకా వారు ఏమి చేసియుండవలసింది? వారు చేసిన ఎంపికలను బట్టి ఏమి జరిగింది?
- యేసును చూడడానికి జక్కయ్య తనకు సాధ్యమైనంత వరకూ యేసుకు దగ్గరగా రావడానికి ప్రయత్నించాడు. అతడు అలా ఎందుకు చేసాడు? యేసుకు అంత దగ్గర కావడానికి జక్కయ్య ఎందుకు ప్రయత్నించాడు?
- దేవునికి దగ్గరగా ఉన్నప్పుడు నీకు ఏ విధంగా ఉంటుంది?
- ఈ దినం యేసుకు సమీపంగా ఏ విధంగా ఉండగలం? (ప్రభువైన యేసు క్రీస్తు అనుచరులుగా చిన్నబిడ్డలు ఉండేలా వారికి మంచి అవకాశం ఇవ్వగలిగే ఇది సదవకాశం.)
- దేవుడు ఈ కథను బైబిలులో ఎందుకు ఉంచాడో నాకు చాలా ఆశ్చర్యం అనిపిస్తుంది.
- ఈ కథలో దేవుని గురించి .......................... అని నేర్చుకొన్నాను.

7. **వ్యక్తిగత స్పందన ప్రశ్నలు**:

- ఈ రోజు కథలో నీవు నేర్చుకొన్నదానిని బట్టి నీవు ఏమి చెయ్యాలని దేవుడు కోరుతున్నాడు?

**బైబిలు కథ** (కొనసాగింపు)

అయితే జక్కయ్య నిలబడి ప్రభువుతో ఇలా అన్నాడు, "ఇదిగో ప్రభూ, ఇప్పుడే నా ఆస్తిలో సగం బీదలకిచ్చేస్తాను. నేనెవరినైనా వంచించి ఏదైనా తీసుకొన్నానంటే ఆ వ్యక్తికి నాలుగంతలు మళ్ళీ చెల్లిస్తాను."

అతనితో యేసు, "ఈ వేళ ఈ ఇంటికి పాపవిముక్తి వచ్చింది. ఎందుకంటే ఇతడు కూడా అబ్రాహాము సంతతివాడు. నశించినదానిని వెదకి రక్షించడానికి మానవ పుత్రుడు వచ్చాడు." అన్నాడు.

8. **ముగింపు ఆశీర్వాదం**:

*ప్రభూ సంతృప్తితో మమ్మును ఆశీర్వదించు. మేము ఇతరులకు స్వేచ్ఛగా ఇవ్వడం ద్వారా, ఇతరులను దీవించడానికి ఎంచుకొన్నప్పుడు నీవు మా అవసరతలను తీరుస్తావని యెరిగి ఈ చిన్నబిడ్డలు స్వేచ్ఛగా ఇవ్వగలగునట్లు వారికి దాతృత్వంతో కూడిన ఆత్మను అనుగ్రహించి ఆశీర్వదించండి.* (1 తిమోతి 6:6–8 చదవండి.)



© 2016 Kids Around the World

KIDStory

# విధవరాలి కానుక

## లూకా 21 :1-4

1. **పునర్విమర్శ**

- గత వారాలలో చెప్పిన కథలను గురించి ఆలోచించండి, చిన్నబిడ్డలు వాటిని గుర్తుంచుకొన్నారో లేదో చూడండి. వాటిలో ఎక్కువ కథలు ఇవ్వడం గురించి ఉన్నాయి. ఇవ్వడం గురించి దేవుడు వారితో ఏమి మాట్లాడుతున్నాడో గమనించండి.

2. **ప్రారంభం**

   నీ దగ్గర ఎక్కువ డబ్బు ఉంటే దానితో నీవు ఏమి చేస్తావు?

3. **నేపథ్యం** -

4. **కథను చెప్పండి** -

5. **తిరిగి చెప్పండి**

   **కథ పునర్విమర్శ**: ప్రశ్నలు, ఖాళీలు పూర్తి చెయ్యడం, పొరపాటు పదాలను సరిచెయ్యడం మొదలైనవాటిని వినియోగిస్తూ కథలోనికి వెళ్ళండి. వారి వద్ద బైబిలు ఉన్నట్లయితే వారు మిమ్మల్ని వెంబడించవచ్చు.

   **ఒక భాగస్వామితో చెప్పండి**: ఈ కథ చాలా చిన్నది. మీ గుంపులోని పిల్లలను ఇద్దరిద్దరుగా అవ్వనివ్వండి. వారిలో ఒకరు తన భాగస్వామితో కథను చెప్పమనండి. తరువాత మిగిలిన వ్యక్తి కథను చెప్పాలి. తరువాత ఆ ఇద్దరు మరొక ఇద్దరితో కథను చెప్పాలి, తరువాత మిగిలిన ఇద్దరు ఈ ఇద్దరికీ కథను చెపుతారు.

**యేసు చలన చిత్రం – తదనుగుణ భాగం**:

- యేసు చలన చిత్ర పరికరం మీద గమనించండి
- పాఠ్యఅంశంలో ఉన్న క్యుఆర్ ను స్కాన్ చెయ్యండి
- వీడియో లింక్: **https://goo.gl/vs9yVn**

**నేపథ్యం**

చిన్నబిడ్డలు సంఘానికి తీసుకొని వచ్చిన కానుకను గురించి చిన్న చర్చ చెయ్యండి. మీరు వినియోగించగల్గిన కొన్ని ప్రశ్నలు:

- మీరు ఎందుకు కానుకను తీసుకొనివచ్చారు?
- మీరు ఇచ్చే కానుకతో ఏమి చేస్తారు?
- మీరు ఎంత ఇవ్వాలని దేవుడు కోరుతున్నాడు?

**బైబిలు కథ**

ఒకరోజు ప్రభువైన యేసు దేవాలయంలో కానుక పెట్టె వద్ద కూర్చున్నాడు. ఆయన తలెత్తి ధనవంతులు కానుక పెట్టెలో తమ కానుకలు వేయడం చూశాడు.

ఒక బీద విధవరాలు అందులో రెండు పైసలు వేయడం కూడా చూశాడు. అప్పుడాయన తన శిష్యులతో “మీతో నిజం చెపుతున్నాను. అంతరికంటే ఈ బీద విధవరాలు ఎక్కువ వేసింది.

ఎలాగంటే వారంతా దేవునికి తమ కలిమిలో నుండి కానుకలు వేశారు గాని ఈమె తన లేమిలో నుంచి తన బ్రతుకుదెరువంతా వేసింది” అన్నాడు.

(తరువాత పేజీలో కథ కొనసాగించబడింది)



© 2016 Kids Around the World

6. **పరిశోధన ప్రశ్నలు**

- ఈ కథ అంతటిలో ఏ భాగం నీకు బాగా నచ్చింది? ఈ కథలో మీరు ఏమి చూశారు? ఏమి విన్నారో బాగా ఊహించి చెప్పండి.
- కథలోని విధవరాలు తనకున్న రెండు నాణాలను ఇచ్చినప్పుడు ప్రభువైన యేసు స్పందన ఏ విధంగా ఉంది? ఆమె అటువంటి పనిని చేసినప్పుడు యేసు ఏవిధంగా భావించాడు?
- దేవునికి ఏది ప్రాముఖ్యం అని ఈ కథ మనకు తెలియజేస్తుంది?
- ఆమె చాలా తక్కువగా ఇచ్చినప్పటికీ ఆమె అందరి కంటే ఎక్కువ ఇచ్చిందని ప్రభువు ఎందుకు చెప్పాడు?
- నేను దేవునికి ఏదైనా ఇవ్వాలి అని తలస్తే దేవుడు నాకు ..................... ఇవ్వాలని కోరతాను.
- యేసుకు ప్రాముఖ్యమైన దానిని యేసు నానుండి దేనిని కోరుతున్నాడు?
- ఈ కథలో దేవుని గురించి .......................... అని నేర్చుకొన్నాను.

7. **వ్యక్తిగత స్పందన ప్రశ్నలు**:

- ఈ నాటి కథలోని విధవరాలిలా దేవుడు తన వృత్తాంతంలో నిన్ను ఒక భాగంగా ఉండాలని కోరుతున్నాడు. ఈ రోజు కథలో నీవు నేర్చుకొన్నదానిని బట్టి నీవు ఏమి చెయ్యాలని దేవుడు కోరుతున్నాడు?

**బైబిలు కథ** (కొనసాగింపు)

8. **ముగింపు ఆశీర్వాదం**:

*ప్రభూ మా కళ్ళను, చెవులను, హృదయాలను ఆశీర్వదించండి. మా చుట్టూ ఉన్న ఇతరుల అవసరాలను మేము చూచేలా సహాయం చెయ్యండి. మా నుండి నీవేమి కోరుతున్నావో దానిని ఇవ్వడానికి మాకు సహాయం చెయ్యండి.*
(యాకోబు 1:27 చదవండి.)



© 2016 Kids Around the World

# చివరి భోజనం

## లూకా 22 :13-20, 31-34

1. **పునర్విమర్శ**

- గత వారంలో మనం నేర్చుకొన్న కథ మీలో ఎవరికి జ్ఞాపకం ఉంది? మీలో ఎవరు దానిని చెప్పగలరు?

2. **ప్రారంభం**

   నీవు దేనినైనా భుజించగలిగినప్పుడు నీవు దేనిని భుజిస్తావు?

3. **నేపథ్యం -**

4. **కథను చెప్పండి -**

5. **తిరిగి చెప్పండి**

   **కథ పునర్విమర్శ**: ప్రశ్నలు, ఖాళీలు పూర్తి చెయ్యడం, పొరపాటు పదాలను సరిచెయ్యడం మొదలైనవాటిని వినియోగిస్తూ కథలోనికి వెళ్ళండి. వారి వద్ద బైబిలు ఉన్నట్లయితే వారు మిమ్మల్ని వెంబడించవచ్చు.

   **రంగును సృష్టించడం**: ఒక పెద్ద కాగితం, రంగు సామానులు కొన్నింటిని తీసుకోండి. కథలోని వివిధ సంఘటనలను చూపించే విధంగా పిల్లలు ఒక పెద్ద పోస్టర్‌ని చెయ్యడానికి అనుమతించండి. సమయం ఉంటే, ఆ పోస్టర్‌ని చూస్తూ కొంతమంది పిల్లలతో కథను చెప్పించండి.

**యేసు చలన చిత్రం – తదనుగుణ భాగం**:

- యేసు చలన చిత్ర పరికరం మీద గమనించండి
- పాఠ్యఅంశంలో ఉన్న క్యుఆర్ ను స్కాన్ చెయ్యండి
- వీడియో లింక్: **https://goo.gl/2jhou3**

**నేపథ్యం**

యూదు ప్రజలకు పస్కాపండుగ ఒక ప్రత్యేక సెలవు దినం. అత్యంత కష్టమైన సమయాలలో దేవుడు తన ప్రజలను రక్షించిన సమయాన్ని గురించి జ్ఞాపకం చేసుకొంటూ ఆయనను స్తుతించే సమయం. వాస్తవానికి వారు ఈ నాటి వరకూ దానిని చేస్తూనే ఉన్నారు.

పస్తాపండుగ అంటే మరణ దూత యూదు కుటుంబాలను దాటిపోవడం అని అర్థం. ఒక పరిపూర్ణమైన గొర్రెపిల్ల రక్తాన్ని తీసుకొని వారి ద్వారబంధాలమీద రాసినప్పుడు ఇది జరిగింది. దూత వారి గృహాలనుండి "దాటిపోయేలా" చెయ్యడానికి ఇది ఒక గురుతు. ప్రభువైన యేసును లోకపాపములు మోసుకొని పోవు దేవుని పస్కాపండుగ గొర్రె పిల్ల అని పిలిచారు. తాను త్వరలో చనిపోబోతున్నట్టు ఆయన తన నమ్మకమైన శిష్యులకు చెప్పడానికి ప్రయత్నిస్తున్నాడు. తన చివరి భోజనానికి అన్నింటిని సిద్ధం చేస్తున్నాడు. అదే పస్కా పండుగ విందు.

పస్కా పండుగ విందును గురించి తన శిష్యులు తెలుసుకొనేలా కొన్ని పనులు చేస్తున్నాడు. ఒక రొట్టెను తీసుకొని దాని విషయంలో ఒక ప్రార్థన చెయ్యబోతున్నాడు. భూమి నుండి ఆహారాన్ని తీసుకొనివస్తున్నందుకు దేవునికి కృతజ్ఞతలు చెపుతున్నాడు – ప్రభువు ఈ ప్రార్థన చెప్పాడని తరువాత తన శిష్యులు తెలుసుకోవాలి. అంతేకాకుండా, పస్కాపండుగ భోజనం చేస్తున్నప్పుడు దేవుడు చేసిన వాగ్దానాలను జ్ఞాపకం చేసుకోడానికి అనేక చిన్న పాత్రలలో ద్రాక్షారసాన్ని తీసుకొంటారు. వాటిలో ఒక పాత్రలోని ద్రాక్షారం దేవుడు చాచిన తన హస్తంతో వారిని రక్షించాడని వారికి జ్ఞాపకం చేస్తుంది.

**బైబిలు కథ**

కాబట్టి పేతురు, యోహాను అక్కడినుండి బయలుదేరి వెళ్ళి తమతో ఆయన చెప్పినట్టే పస్కాను సిద్ధం చేశారు.

(తరువాత పేజీలో కథ కొనసాగించబడింది)



© 2016 Kids Around the World

6. **పరిశోధన ప్రశ్నలు**

- ఈ కథలో నీవు ఒక భాగంగా ఉన్నావని ఊహించగలవా? అక్కడ నీవు ఏమి చూస్తున్నావు? ఏమి వింటున్నావు?
- వారు ప్రేమించిన ప్రభువైన యేసు వారి ఉపదేశకుడిగా ఉన్నందున శిష్యులకు ఏవిదంగా ఉంది? ఆయన చనిపోతున్నాడని చెప్పినందుకు వారికి ఏమనిపిస్తుంది?
- శిష్యులలో నీవు ఒకడివిగా ఉంటే నీవు ఏమి చేసేవాడివి? ఏమి చెప్పేవాడివి? నీకు ఏమినిపించేది?
- ఏయే విషయాలలో ప్రభువు శిష్యులం కాము అని మనం ఇతరులకు తెలిసేలా చేస్తున్నాము?
- ఏయే విషయాలు దేవుణ్ణి బాధ పరుస్తున్నాయి?
- ఈ కథను దేవుడు బైబిలులో ఎందుకు ఉంచాడో అని నాకు ఆశ్చర్యం కలుగుతుంది?
- ఈ కథలో దేవుని గురించి .......................... అని నేర్చుకొన్నాను. ఆయనను సేవించడానికీ, అయనను ప్రేమించడానికీ ఈ సత్యం మీలో ఎటువంటి మార్పును తీసుకొనివస్తుంది?

7. **వ్యక్తిగత స్పందన ప్రశ్నలు**:

- ఈ రోజు మనం మాట్లాడుకున్న దానినుండి పరిశుద్ధాత్ముడు నీకు ఏమి నేర్పిస్తున్నాడని నీవు తలస్తున్నావు?
- ఈ రోజు కథలో నీవు నేర్చుకొన్నదానిని బట్టి నీవు ఏమి చెయ్యాలని దేవుడు కోరుతున్నాడు?

**బైబిలు కథ** (కొనసాగింపు)

ఆ సమయం వచ్చినప్పుడు ఆయన తన పన్నెండు శిష్యులతో పాటు బల్లవద్ద కూర్చున్నాడు. అప్పుడు ఆయన వారితో, “నా శ్రమలకు ముందు మీతో కలిసి ఈ పస్కాభోజనం చెయ్యాలని మనఃపూర్వకంగా ఆశించాను. ఎందుకంటే అది దేవుని రాజ్యంలో నెరవేరేవరకూ నేను మళ్ళీ దానిని తిననని మీతో చెపుతున్నాను” అన్నాడు.

అప్పుడాయన రొట్టె తీసుకొని దేవునికి కృతజ్ఞత అర్పించిన తరువాత దానిని విరిచి వారికిచ్చి, “ఇది మీకోసం ధారాదత్తమైన నా శరీరం. నన్ను జ్ఞాపకం చేసుకోడానికి ఇలా చెయ్యండి” అన్నాడు. ఆలాగే భోజనం తరువాత ఆ పాత్రను తీసుకుని ఇలా అన్నాడు, “ఆ పాత్ర మీకోసం చిందే నా రక్తం మూలమైన క్రొత్త ఒడంబడిక”

ప్రభువు ఇంకా అన్నాడు, “సీమోనూ, సీమోనూ, ఇదిగో విను. సైతాను మిమ్ములను గోధుమలలాగా జల్లించాలని మిమ్ములను కోరాడు. కాని నీ నమ్మకం తప్పిపోకుండా నేను నీ కోసం ప్రార్థన చేశాను. నీవు మళ్ళీ దేవుని వైపు తిరిగినప్పుడు నీ సోదరులను బలపరచు.”

అయనతో పేతురు, “ప్రభూ, నీతో కూడా ఖైదుకు గానీ మరణానికి గానీ వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నాను!” అన్నాడు.

అయితే ప్రభువు, “పేతురూ, నీవు నన్నెరగనని ముమ్మారు చెప్పేవరకు నేడు కోడి కూయదని నీతో చెపుతున్నాను” అన్నాడు.

8. **ముగింపు ఆశీర్వాదం**:
*ప్రభూ ఈ చిన్నబిడ్డలు నీ రాయబారులుగా ఉండేలా వారిని నీ శక్తితో ఆశీర్వదించండి – ఇతరులకు నీ మంచితనాన్నీ, నీ గొప్పతనాన్నీ చెప్పగలరు. ప్రభువైన యేసుకోసం వారు జీవించేలా ధైర్యంతో వారిని ఆశీర్వదించు. పరిశుద్ధాత్మ దేవా వారిని జీవంతో దీవించండి.* (2 కొరింథీ 3:4–6 చదవండి.)



© 2016 Kids Around the World

# యేసు సిలువ వేయబడడం

## లూకా 23 :20-26, 44-48

1. **పునర్విమర్శ**

- ప్రతీ కథ ముగింపులో ఆ కథ ద్వారా దేవుడు మనకు ఏమి చూపిస్తున్నాడని మనం మాట్లాడుకొంటున్నాం. దేవుడు నిన్ను కోరిన విధంగా ఏ విషయంలో నీవు అయనకు విధేయత చూపించావు?

2. **ప్రారంభం**

ఇతరులు నిన్ను తక్కువగా చూసిన సమయం గురించి పంచుకోండి.

3. **నేపథ్యం -**

4. **కథను చెప్పండి -**

5. **తిరిగి చెప్పండి**

**కథ పునర్విమర్శ**: ప్రశ్నలు, ఖాళీలు పూర్తి చెయ్యడం, పొరపాటు పదాలను సరిచెయ్యడం మొదలైనవాటిని వినియోగిస్తూ కథలోనికి వెళ్ళండి. వారి వద్ద బైబిలు ఉన్నట్లయితే వారు మిమ్మల్ని వెంబడించవచ్చు.

**తాడు ఆట**: ఒక 15 అడుగుల పొడవు ఉన్న తాడును తీసుకోండి. వాటి అంచులను ముడివేయండి. పిల్లలు ఒకరి చేతులు ఒకరు పట్టుకొని ఒక వృత్తంలో నిలబడనివ్వండి. తాడును ఒక వైపుగా కదిలించడం ఆరంభించండి. "అగండి" అని మీరు అరచినప్పుడు ఆ తాడు ముడికి దగ్గరగా ఉన్నవారు కథలోని తదుపరి భాగాన్ని చెప్పాల్సిఉంది. కథను పూర్తిగా చెప్పేంతవరకూ తాడును కదలనివ్వండి.

**యేసు చలన చిత్రం – తదనుగుణ భాగం**:

- యేసు చలన చిత్ర పరికరం మీద గమనించండి
- పాఠ్యఅంశంలో ఉన్న క్యుఆర్ ను స్కాన్ చెయ్యండి
- వీడియో లింక్: **https://goo.gl/gk5q89**

**నేపథ్యం**

యేసు సిలువ మీద మరణించాలని తీర్పును ఇచ్చారు. సైనికులు ఆయనను గుద్దారు, కొరడాలతో కొట్టారు. ప్రజలు ఆయనను చులకనగా మాట్లాడుతున్నారు. అది చాలా విచారకరమైన రోజు. ప్రభువైన యేసుకు వారు అటువంటి నీచమైన పనులు చేస్తున్నప్పటికీ ప్రభువు ఇంకా, "తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరెరుగరు కనుక వీరిని క్షమించుము" అని చెపుతున్నాడు. ఈ రోజును మంచి శుక్రవారంగా ఈనాటికీ గుర్తుంచుకొంటున్నాము. ఈ కథను వినండి, ఈ దినం మంచిది అని ఎందుకు అంటున్నారో గుర్తిద్దాం. ఒక దేశానికి అధ్యక్షుడు లేక రాజు వలె పిలాదు ముఖ్య నాయకుడిగా ఉన్నాడు.

**బైబిలు కథ**

పిలాతు యేసును విడిచిపెట్టాలని కోరాడు, జన సమూహంతో ఈ విషయాన్ని చెప్పాడు. వారు మరల "సిలువ వేయండి, సిలువ వేయండి" అని గట్టిగా కేకలు వేశారు.

అతడు మూడోసారి వారితో "ఎందుకు? ఇతడు ఏం కీడు చేశాడు? మరణ శిక్షకు కారణమేమీ ఇతడిలో నాకు కనబడలేదు. అందుచేత ఇతణ్ణి శిక్షించి విడుదల చేస్తాను" అన్నాడు. వారైతే పట్టుబట్టి బిగ్గరగా కంఠమెత్తి ఆయనను సిలువ వేయాలని కోరారు. చివరికి ఈ మనుష్యుల, ప్రధాన యాజకుల కంఠధ్వనులే నెగ్గాయి. వారు అడిగినట్టే జరగాలని పిలాతు తీర్పు చెప్పాడు....యేసును వారికిష్టం వచ్చినట్టే చేయడానికి వారికప్పగించాడు.

వారాయనను తీసుకువెళ్ళిపోతూ ఉన్నప్పుడు పల్లెసీమనుండి వస్తున్న కురేనే ప్రాంతీయుడైన సీమోనును పట్టుకొన్నారు. యేసు వెంట సిలువను మోయడానికి బలవంతం చేసి దానిని అతని మీద పెట్టారు.

(తరువాత పేజీలో కథ కొనసాగించబడింది)



© 2016 Kids Around the World

6. **పరిశోధన ప్రశ్నలు**

- ఈ కథలో నీవు ఒక భాగంగా ఉన్నట్టుగా ఊహించి ప్రభువుకు జరుగుతున్న దానంతటినీ గమనించగలవా?
- కథ జరుగుతున్నప్పుడు ఎటువంటి భావోద్రేకాలు కలిగాయి?
- మనష్యులు ఆయనను ఆ విధంగా హింసించడానికి ఆయన ఎందుకు అనుమతించాడు? ఆయన ఇంకా ఏమి చేసి యుండవలసిందని నీవు తలస్తున్నావు? అటువంటి పరిస్థితులో మనుష్యులు ఏ విధమైన పనులు చేస్తారు? యేసు చేసిన ఎంపికను బట్టి ఆయనకు ఏమి జరిగింది? ప్రభువైన యేసు సిలువ మీద మరణించిన దానిని బట్టి దేవుడు చేసిన వాగ్దానాలను పంచుకోడానికి ఇది మంచి సమయం.
- ఈ కథలో దేవుని గురించి ..........................
- ప్రభువైన యేసు నాకు చేసిన దానిని బట్టి నేను .......................... చెయ్యాలని కోరుతున్నాను.

7. **వ్యక్తిగత స్పందన ప్రశ్నలు**:

- దేవుడు (పరిశుద్ధాత్మ దేవుడు) నాతో ................ ................................................ అని మాట్లాడుతున్నాడని నేను విశ్వసిస్తున్నాను.
- ఈ రోజు కథను నీవు ఎవరితో పంచుకోవాలని కోరుతున్నావు?

**బైబిలు కథ** (కొనసాగింపు)

సుమారు మధ్యాహ్నం కావచ్చినప్పుడు మూడు గంటల వరకు దేశమంతటా చీకటి కమ్మింది. సూర్యమండలం అంధకారమయం అయింది. దేవాలయం తెర రెండుగా చింపబడింది. అప్పుడు యేసు బిగ్గరగా కేకవేసి “తండ్రీ నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను” అన్నాడు. ఇలా చెప్పి ప్రాణం విడిచాడు.

జరిగినది చూచి శతాధిపతి “ఈ మనిషి నిజంగా నాయ్యవంతుడు” అంచూ దేవుణ్ణి కీర్తించాడు.

చూడడానికి పోగైన జనసమూహమంతా జరిగినది చూచి గుండెలు బాదుకొంటూ తిరిగి వెళ్ళిపోయారు. ఎందుకంటే వారు చాలా విచారంగా ఉన్నారు.

8. **ముగింపు ఆశీర్వాదం**:

*సర్వశక్తిగల దేవా, మాకోసం ప్రభువైన యేసును పంపినందుకు వందనాలు. మనుష్యులు ఆయనను హింసించినందుకు మేము బాధపడుతున్నాము. నీవు ఈ చిన్నబిడ్డలను ఎంత ఎక్కువగా ప్రేమిస్తున్నావో వీరు అవగాహన చేసుకొనేలా వీరిని ఆశీర్వదించండి. ఏ విధంగా నీ ప్రేమ వారితో నిలిచియుందో వారు అర్థం చేసుకనేలా సహాయం చెయ్యండి.*
(యోహాను 3:16–17 చదవండి.)



© 2016 Kids Around the World

# ఖాళీ సమాధి

## లూకా 24 :1-12

1. **పునర్విమర్శ**

- ప్రతీ కథ ముగింపులో ఆ కథ ద్వారా దేవుడు మనకు ఏమి చూపిస్తున్నాడని మనం మాట్లాడుకొంటున్నాం. దేవుడు నిన్ను కోరిన విధంగా ఏ విషయంలో నీవు అయనకు విధేయత చూపించావు?

2. **ప్రారంభం**

నీవు దేని విషయంలో అత్యంత ఎక్కువ సంతోషాన్ని కలిగియున్నావు?

3. **నేపథ్యం -**

4. **కథను చెప్పండి -**

5. **తిరిగి చెప్పండి**

**కథ పునర్విమర్శ**: ప్రశ్నలు, ఖాళీలు పూర్తి చెయ్యడం, పొరపాటు పదాలను సరిచెయ్యడం మొదలైనవాటిని వినియోగిస్తూ కథలోనికి వెళ్ళండి. వారి వద్ద బైబిలు ఉన్నట్లయితే వారు మిమ్మల్ని వెంబడించవచ్చు.

**గుండ్రంలో కుర్చీల ఆట**: మీ గుంపులోని సభ్యులందరి కోసం ఒక వృత్తంలో కుర్చీలను వెయ్యండి. వాటిలోనుండి ఒక కుర్చీని తీసివేయండి. కుర్చీలు వెలుపలి వైపుకు ఉండాలి. గుంపులో ఒక్కరు తప్పించి ప్రతీ ఒక్కరూ కుర్చీలలో కూర్చుంటారు. సంగీతం ఆరంభం అయినప్పుడు ప్రతీ ఒక్కరూ గుండ్రంగా గడియారపు ముల్లు దిశలో తిరుగుతుంటారు. సంగీతాన్ని ఆపినప్పుడు ప్రతీ ఒక్కరూ తమ తమ కుర్చీలను వెతుక్కోవాలి. కుర్చీ లేకుండా నిలిచిపోయిన వ్యక్తి కథలోని ఒక భాగాన్ని చెప్పాలి. కథ పూర్తిగా రెండవమారు చెప్పేంతవరకూ ఆటను కొనసాగిస్తూ ఉండాలి.

**యేసు చలన చిత్రం - తదనుగుణ భాగం**:

- యేసు చలన చిత్ర పరికరం మీద గమనించండి
- పాఠ్యఅంశంలో ఉన్న క్యుఆర్ ను స్కాన్ చెయ్యండి
- వీడియో లింక్: **https://goo.gl/g3ZNuM**

**నేపథ్యం**

ప్రభువైన యేసు శుక్రవారం చనిపోయాడు, అయనను అనుసరించిన వారందరూ చాలా విచారంగా ఉన్నారు. యేసు వచ్చి వారిని రక్షిస్తాడని వారు ఎదురుచూచారు, ఇప్పుడు ఆయన చనిపోయాడు అని వారిప్పుడు చాలా గందరగోళ పరిస్థితిలో ఉన్నారు. శనివారం గడిచిపోయింది, ఏమీ జరగలేదు. అది విశ్రాంతి దినం. ఆదివారం ఉదయం వచ్చింది. యేసును వెంబడించిన స్త్రీలు కొందరు యేసును సమాధి చేసిన చోటికి వచ్చారు. సమాధిలో ఉంచిన దేహాలకు సుగంధ ద్రవ్యాలను పూయడం ఆచారం.

**బైబిలు కథ**

ఆదివారం నాడు తెల్లవారుజామున తాము సిద్ధం చేసిన సుగంధ ద్రవ్యాలు తీసుకొని వారు, మరి కొందరు స్త్రీలు సమాధి దగ్గరకు వచ్చారు. సమాధిముందు నుండి ఆ రాయి దొర్లించి ఉండడం వారికి కనిపించింది. అయితే వారు సమాధిలోకి వెళ్ళి చూచినప్పుడు ప్రభువైన యేసు శరీరం కనపడలేదు.

దీన్ని గురించి వారు అధికంగా కలవరపడుతూ ఉంటే హఠాత్తుగా ధగధగ మెరిసిపోతున్న వస్త్రాలు తొడుక్కొన్న ఇద్దరు మనుష్యులు వారి దగ్గర నిలబడ్డారు. ఆ స్త్రీలు భయపడి నేల వైపు తమ ముఖాలు వంచుకొన్నారు. అయితే ఆ వ్యక్తులు “సజీవుణ్ణి చనిపోయినవారి మధ్య ఎందుకు వెదకుతున్నారు? ఆయన ఇక్కడ లేదు. సజీవంగా లేచాడు. అయన ఇంకా గలలీలో ఉన్నప్పుడు ఆయన మీతో చెప్పినది జ్ఞాపకం చేసుకోండి. ఏమంటే, మానవ పుత్రుణ్ణి పాపిష్టి మనుష్యుల చేతికి అప్పగించడం, సిలువ వేయడం, ఆయన మూడో రోజున మళ్ళీ సజీవంగా లేవడం తప్పనిసరి” అని వారితో చెప్పారు. ప్రభువు చెప్పిన మాటలను ఆ స్త్రీలు జ్ఞాపకం చేసుకొన్నారు.

(తరువాత పేజీలో కథ కొనసాగించబడింది)



© 2016 Kids Around the World

6. **పరిశోధన ప్రశ్నలు**

- ఈ కథ అంతటిలో ఏ భాగం నీకు బాగా నచ్చింది?
- కథ జరుగుతున్నప్పుడు ఎటువంటి భావోద్రేకాలు కలిగాయి?
- ఈ కథలో దేవుడు ఎటువంటి ఎంపికలు చేశాడు? ఈ ఎంపికలను బట్టి నీవు ఏ విధంగా తలస్తున్నావు?
- ఈ కథ అంతటిలో ఏ భాగం నీకు బాగా నచ్చింది?
- సమాధి వద్దకు వస్తున్న స్త్రీల దృక్పథంలో నుండి జరుగుతున్న సంఘటనను చూడండి. వారు ఎటువంటి భావోద్రేకాలలో ఉంటారు? భయపడవద్దు అని వారి ఎప్పుడు చెప్పారు?
- కథలోని పేతురులా ఊహించుకోండి – ఈ కథలో పేతురు ఎటువంటి భావోద్రేకాలలో ఉండిఉంటాడు? ఖాళీ సమాధిని పేతురు చూచినప్పుడు, అక్కడ యేసు దేహం లేనప్పుడు అతడు ఏమని తలంచియుంటాడో అని ఆశ్యర్యం కలుగుతుంది. పేతురు ఇంటికి వెళ్తూ ఏమిని తలంచియుంటాడో?
- మీ ఇంటిలో గానీ, సమాజంలో గానీ నిన్ను అధికంగా భయపెట్టిన సంఘటన ఏమైనా జరిగిందా? దూతల ద్వారా ఆ స్త్రీలను ధైర్యపరచిన దేవుడు నీతో ఏమిని చెప్పాలని నీవు కోరుతున్నావు?
- ఇప్పుడు యేసు ఎక్కడ ఉన్నాడని తలస్తున్నావు?
- యేసును గురించి నేను ……………………… నేర్చుకొన్నాను. ఆయనను ప్రేమించడంలోనూ, ఆయన సేవ చెయ్యడంలోనూ ఈ సత్యం నిన్ను ఏవిధమైన మార్పును తీసుకొని వచ్చింది?

7. **వ్యక్తిగత స్పందన ప్రశ్నలు**:

- దేవుడు (పరిశుద్ధాత్మ దేవుడు) నాతో ……………… ……………………………………………… అని మాట్లాడుతున్నాడని నేను విశ్వసిస్తున్నాను.
- ఈ రోజు కథను నీవు ఎవరితో పంచుకోవాలని కోరుతున్నావు?

**బైబిలు కథ** (కొనసాగింపు)

వారు సమాధినుంచి తిరిగి వెళ్ళి పదకొండుమంది శిష్యులకూ తక్కినవారందరికీ ఇదంతా తెలియజేశారు. అయితే వారి మాటలు వీరికి తెలివితక్కువ కబుర్లలాగా అనిపించాయి గనుక వీరు వారిని నమ్మలేదు. అయితే ే పేతురు లేచి సమాధిదగ్గరకు పరుగెత్తి వెళ్ళి వంగి చూశాడు. ఆ సన్నని నారబట్ట మాత్రం విడిగా ఉండడం అతనికి కనబడింది. జరిగిన దానికి ఆశ్చర్యపడుతూ అతడు వెళ్ళిపోయాడు.

8. **ముగింపు ఆశీర్వాదం**:

*సర్వశక్తిగల దేవా, మాకోసం ప్రభువైన యేసును పంపినందుకు వందనాలు. ఆయన మృతుడిగా లేడు ఆయన సజీవుడిగా ఉన్నాడు. నిన్ను వెంబడించే తృష్ణ వారికి అనుగ్రహించి వారిని ఆశీర్వదించండి. నీవు ఎంతు ఘనుడవో, మహోన్నతుడవో వారు గ్రహించేలా సహాయం చెయ్యి.*



© 2016 Kids Around the World

# కథను తిరిగి చెప్పు కార్యకలాపాలు, వివరణలు

**(ఒకసారి కథను చెప్పిన తరువాత ఆ కథను తిరిగి చెప్పడం చాలా ప్రాముఖ్యం. కనుక చిన్నబిడ్డలు కథను తిరిగి చెప్పడంలో నిమగ్నం అవుతారు. చాలినంతగా వారు కథను నేర్చుకోవడంలో సహాయం చెయ్యండి. తద్వారా వారు కథను మరొకరికి చెపుతారు)**

కథను తిరిగిచెప్పు కార్యకలాపాలు సంతోషంగా ఉండాలి, పిల్లలు కథలో పాల్గొనేలా ఉండాలి. పిల్లలను వివిధ పద్దతులలో కథలో నిమగ్నం చేసే వివిధ విధానాలు ఈ క్రింద ఇవ్వడం జరిగింది. ఒక పద్ధతి ప్రస్తావించలేదు. పిల్లల వద్ద బైబిళ్ళు ఉన్నట్లయితే వారిని తమ వద్దఉన్న బైబిళ్ళను తెరువనిచ్చి దానిలోనుంచి కథను తిరిగి చదవనివ్వండి. ఒక కథను బైబిలు నుంచి చదువుతారు, నాయకుడు ఒక క్రమంలో ప్రశ్నలు అడుగుతుంటాడు, మిగిలిన ప్రతీ ఒక్కరూ తమ తమ బైబిళ్ళు తెరిచి ప్రశ్నలకు జవాబులను చూస్తూ జవాబిస్తారు.

కళ:

- **చిత్రలేఖనం**: మీ వద్ద వస్తువులు ఉన్నట్లయితే కథ చెపుతున్నప్పుడు పిల్లలు దేనిని స్పష్టంగా చూశాలో లేక వారు బాగా ఇష్టపడినదానిని గీయనివ్వండి. ప్రతీ చిన్నబిడ్డ తాను గీసిన చిత్రలేఖనాన్ని గుంపులోని ఇతరులతో పంచుకోనివ్వండి. కథలో మూడు సంఘటనలు ఉన్నట్లయితే కథ జరిగిన ప్రకారం వారు చిత్రపటాలను ఒక క్రమంలో గీయమని చెప్పండి.
- **గుంపు ప్రకటన పత్రం**: మీ వద్ద వస్తువులు ఉన్నట్లయితే, బైబిలు కథను వివరించే ఒక ప్రకటన పత్రాన్ని పిల్లలందరూ గీసేలా చెయ్యండి. ఆ ప్రకటన పత్రం మీద వారు గీసిన దానిని వినియోగించి కథను తిరిగి చెప్పనివ్వండి.
- **కథా భాగాలు**: ప్రతీ చిన్నబిడ్డకు కథలోని ఒక దృశ్యాన్ని చిత్రీకరించమని చెప్పండి. వారి గీసిన చిత్రాల ద్వారా కథను ఒక క్రమంలో ఉంచనివ్వండి. పిల్లలు వారు చిత్రీకరించిన కథాభాగాన్ని వినియోగిస్తూ కథను తిరిగి చెపుతారు.
- **చిత్రలేఖన దాడి**: కాగితాలను, రంగు పెన్సిళ్ళను అందుబాటులో ఉంచండి. కాగితం చాలా పెద్దదిగా ఉంటే కథను వివరించేలా ఆ కాగితం మీదు పిల్లలు పటాన్ని చిత్రీకరించనివ్వండి. చిన్నచిన్న కాగితాలు మాత్రమే ఉంటే, కథలోని ఒక్కొక్క భాగాన్ని ఒక్కొక్క చిన్నబిడ్డ గీసేలా చూడండి. లేక కథలో వారికి ఇష్టమైన కథాభాగాన్ని చిత్రీకరించనివ్వండి. వారు గీసిన భాగాన్ని గుంపులో ఇతరులతో పంచుకోనివ్వండి.
- **హాస్యఖండం**: ప్రతీ చిన్నబిడ్డకు ఒక కాగితం ముక్క ఇవ్వండి. దానిని సగానికి మడిచియుంచాలని చెప్పండి. తరువాత దానిని మరల మడిచియుంచాలి. మూడవసారి కూడా మడిచియుంచాలి. మీరు దానిని తెరచినప్పుడు ఆ కాగితంలో 8 భాగాలు ఉంటాయి. బైబిలు కథలోని ప్రతీ దృశ్యానికీ లేక సంఘటనకూ సంబంధించిన చిన్న పటాన్ని లేక వస్తువును ఆ గడిలో గీయనివ్వండి. ఇది కథ జరిగిన క్రమంలో ఉండాలి. వారు గీసిన హాస్యఖండాన్ని వినియోగించి పిల్లలు తమ భాగస్వామితో వివరించడం ద్వారా కథను తిరిగి చెప్పనివ్వండి.
- **ప్రకటన కాగితపు బల్ల**: బైబిలు కథకు సంబంధించి వ్యాపారప్రకటన బల్లను తయారుచెయ్యండి, దానితో ఏ విధంగా సంబంధపరచుకోవచ్చునో చూడండి.
- **వివరణతో కూడిన చిత్రపటాలు**: కథలోని వివిధ భాగాలను యధేచ్ఛగా పిల్లలకు ఇవ్వండి. ప్రతీ ఒక్కరూ వారికిచ్చిన పటాన్ని చిత్రీకరించి వారితో ఉంచుకోవాలి. ఇతరులు దానిని కనుగొనాలి.
- **గోడమీద రాత**: ఒక గుంపుగా పిల్లలు గోడమీద కథను వివరించే మాటలను రాయడం లేదా చిత్రాలను గీయడం చెయ్యనివ్వాలి.
- **టీ-షర్టు మీద రూపం**: పిల్లలు తమ టీ షర్టుమీద కథలోని ప్రధాన భాగాలను చూపించే విధంగా చిత్రీకరించనివ్వండి.
- **రూపచిహ్నం చిత్రం**: బైబిలులోని కథనంతటినీ మాటలు లేకుండా ఏదైనా ఒకే పటం చూపించగల్గితే అది ఏమిటి? ఆ పటాన్ని పిల్లలు చిత్రీకరించనివ్వండి. రానున్న వారాలలో ఈ చిన్న చిత్రపటాన్ని వినియోగించి కథనంతటినీ పునర్విమర్శించవచ్చు.,
- **వెనుకపేజీ చిత్రం**: పిల్లలు తమ పుస్తకాల వెనుకపేజీలను రూపొందించవచ్చు, వాటిమీద చిత్రాలను గీయవచ్చు. బైబిలు కథలను స్పష్టంగా చూపించగల్గే చిత్రపటాలను వారు గీయవచ్చు.
- **కథా పుస్తకాలు**: చిన్న చిన్న కథల పుస్తకాలలోని పటాలు, మాటలను బట్టి చిన్నబిడ్డలు బైబిలు కథను తిరిగి చెప్పవచ్చు. పిల్లలు తమ సొంతగా కథను చెప్పగలిగేలా అదనపు అనుబంధంలోని అంశాలను చూడండి.




© 2016 Kids Around the World


# రాయడం కోసం ఖాళీ పుస్తకాలను తయారు చెయ్యడం ఎలా?

**(ఖాళీ పుస్తకాలు తయారు చెయ్యడానికి ఒక గొప్ప నైపుణ్యం ఇక్కడ ఉంది. మడత పెట్టిన ఈ పుస్తకాలను తయారు చెయ్యడానికి పిల్లలతో కలిసి పనిచెయ్యండి. పుస్తకాన్ని మడిచి పెట్టే విధానాన్ని పిల్లలు నేర్చుకొన్న తరువాత, వారు సొంతంగా రాసుకోడానికీ, వారి ఉద్దేశాలను వివరించడానికీ ఏ ఆకారంలోనైనా ఖాళీ పుస్తకాలను చెయ్యడం వారు ఆతృత చూపిస్తారు.)**

**ఒక పుస్తకాన్ని మడిచి పెట్టడం**:





1. దీర్ఘచతురస్రాకారంలో ఉన్న కాగితాన్ని పొడవులో సగం మడిచిపెట్టండి. (దీనిని కొన్నిసార్లు మనం “హాట్ డాగ్” లేక సమాంతర మడత అని పిలుస్తాము.
2. దానిని మరలా సగానికి మడిచిపెట్టండి. పుస్తకంలా ఉండేందుకు దగ్గరగా నొక్కియుంచండి.
3. దానిని మరలా సగానికి మడిచి పెట్టండి. మడతవద్ద గట్టిగా నొక్కియుంచండి.
4. కాగితాన్ని తెరవండి – దానిని నిటారుగా నిలువబెట్టండి. (పైకి, క్రిందికి)
5. దానిని వెడల్పులో సగానికి మడిచిపెట్టండి. (దీనిని “హామ్‌బర్గర్” మడత అంటారు)
6. మడత పెట్టిన అంచునుండి ఎక్స్ వరకూ మధ్యభాగానికి కత్తిరించండి.
7. కాగితాన్ని మరలా తెరవండి.
8. మొదటి అంశంలో ఉన్నట్టుగా ఆరంభంలో పొడవుమడతకు తిరిగి రండి.
9. చివరి భాగాలను కలిపి గట్టిగా లాగండి. అది దానికదే చిన్నపిల్లల పుస్తకంలా మడతపడిపోతుంది. నాలుగు భాగాలు తయారవుతాయి.




**కత్తిరించడం – పుస్తకానికి పిన్నులు వెయ్యడానికి సంబంధించిన సూచనలు**

ఒక కాగితం (లేక కాగితాలు) సగానికి లేక మూడు భాగాలుగా కత్తిరించాలి, 8, 12 లేక 16 పేజీల చిన్నపిల్లల పుస్తకంలా పిన్నులు వేయాలి.





© 2016 Kids Around the World

నాటిక / కళ:

- **కథను నటించండి**: కథలోని వివిధ వ్యక్తుల భాగాన్ని ప్రతీ చిన్నబిడ్డకు అప్పగించండి. ఆ కథను నటించడానికి ముందు వారు దానిని అభ్యాసం చేసేలా చూడండి. పిల్లలందరూ ఆ కథను నాటిక రూపంలో ప్రదర్శిస్తుండగా ఒకరిద్దరు పిల్లలు ఆ కథను చెప్పేవారిలా ఉండనివ్వండి.
- **కథను తిరిగి చెప్పడం**: కథను దానిలోని వ్యక్తుల దృష్టి ద్వారా చెప్పండి.
- **పాటను తయారుచెయ్యండి**: బైబిలు కథను తిరిగి చెప్పేలా దానికి తగిన ఒక పాటను తయారుచెయ్యండి. పిల్లలకు బాగా తెలిసిన పాటను మీరు ఎంచుకోవచ్చును, కథను తిరిగి చెప్పేలా దానిలోని పదాలను మార్పు చెయ్యవచ్చును. ఒక కొత్త పాటను తయారు చెయ్యవచ్చు, సాధ్యమైతే మంచి ఆకర్షణీయమైన సంగీతాన్ని ఉంచండి.
- **భాగస్వామ్యులు**: పిల్లలు ఇద్దరు లేక ముగ్గురుగా ఉండే చిన్న గుంపులలో ఉండేలా చూడండి. గుంపులలో ఉండే ప్రతీ చిన్నబిడ్డ కథను చెప్పే అవకాశాన్ని తీసుకోనివ్వండి. ఒకరు కథను చెప్పలేక మధ్యలో నిలిచిపోయినట్లయితే గుంపులోని మిగిలినవారు దానిని ముగించవచ్చు.
- **చేతి కదలికలు**: కథను మరల ఆరంభించండి, పిల్లలు గుంపులుగా ముందుకు వచ్చి వివిధ రకాలైన చేతి కదలికలను చూపించడం ద్వారా కథలోని ప్రతీ భాగాన్ని జ్ఞాపకం తెచ్చుకొనేలా చేతి కదలికలను చెయ్యనివ్వండి. తరువాత మరలా కథను ఆరంభించి కథను పూర్తి అయ్యేంతవరకూ మరికొన్ని అదనపు చేతి కదలికలను చెయ్యడం ద్వారా మరల చెప్పండి.
- **మూకాభినయం**: పిల్లలందరినీ అనేక గుంపులుగా విడదీయండి. మొదటి గుంపువారు ఎటువంటి మాటలు లేకుండా కథలోని మొదటిభాగాన్ని నాటికరూపంలో చూపించనివ్వండి. వారు ఏమి చూపిస్తున్నారో తదుపరి గుంపు పిల్లలు చెప్పాలి. తరువాతి గుంపు కథలోని మరొక భాగాన్ని నటించి చూపించాలి. మిగిలిన గుంపుల పిల్లలు దానిని గురించి చెప్పాలి. కథ పూర్తిగా తిరిగి చెప్పేంతవరకూ ఈ విధంగా చెయ్యనివ్వండి. ఒక గుంపు కథలోని ఒక భాగాన్ని నటించిన తరువాత మరొక గుంపుకు కథలోని తదుపరి భాగం జ్ఞాపకం లేకపోయినట్లయితే మీరు దానిని వారికి జ్ఞాపకం చెయ్యవచ్చును.
- **పప్పెట్లు (చిన్నబొమ్మలు)**: సాక్సులు, కాగితపు మూతలు, కాగితపు పాత్రలు, కర్రపుల్లలు మొదలైనవాటిని వినియోగించి చిన్న చిన్న బొమ్మలు తయారు చెయ్యండి. ఈ బొమ్మలను వినియోగించి కథను తిరిగి చెప్పండి.
- **వస్తువులు**: ప్రతీ గుంపుకు 3 వస్తువులను ఇవ్వండి. గుంపులోని పిల్లలు ఆ వస్తువులను వినియోగిస్తూ కథను తిరిగి చెప్పనివ్వండి. వారు మరికొన్ని వస్తువులను తీసుకొనవచ్చును అయితే కనీసం 3 వస్తువులను వినియోగించి తిరిగి చెప్పాలి.
- **తీగ, మట్టి**: వీటిని గానీ లేదా ఇతర నైపుణ్యాల పరికరాల ద్వారా కథను తిరిగి చెప్పనివ్వండి.
- **చిక్కు ప్రశ్నలు**: పదాలను వినియోగించకుండా పిల్లలు కథలోని వివిధ అంశాలను నటిస్తారు, దానిని చూచేవారు వారు కథలోని ఏ భాగాన్ని చూపిస్తున్నారో చెప్పాలి.
- **శబ్దాలు, కదలికలు**: బైబిలు కథను మరలా చదవండి. దానిలోని పదాలకు వివిధ శబ్దాలు లేక కదలికలు చేస్తూ కథను మరలా చెప్పండి.
- **వస్తువులు (చేతిరుమాలు, తీగ)**: ఒక వస్తువును వినియోగించి పిల్లలు కథను ఎన్నిసార్లు చెప్పగలరో చూడండి. ప్రతీ గుంపుకు 3 వస్తువులు ఇచ్చి వారు దానిని చూపించడం ద్వారా కథలోని ఒక్కొక్క అంశాన్ని చూపిస్తూ కథను తిరిగి చెప్పనివ్వండి.
- **మనిషిరూపాల చిత్రం**: ఒక పెద్ద దుప్పటిని తెరలా ఉండడం కోసం తీసుకోండి. ఇద్దరు పిల్లలు దానిని చెరొకవైపు పట్టుకొనవచ్చు. వారికి చెప్పినప్పుడు వారు దానిని కిందకు పడవెయ్యాలి. కథలోని వ్యక్తులుగా ఉండడానికి చాలా మంది పిల్లలను తీసుకోండి. కథలోని ప్రతీ భాగం కోసం తెర మూసియుంచినప్పుడు పిల్లలు కథలోని దృశ్యాన్ని చూపించే చిత్రంగానూ ఉండేలా నిలిచిపోవాలి, వారు కథలోని భాగంగా ఖచ్చితంగా నిలిచియున్న తరువాత తెరను కిందకు దించాలి. అప్పుడు మిగిలిన పిల్లలు ఆ దృశ్యాన్ని చూస్తారు. మీరు కథను తిరిగి చెపుతున్నప్పుడు ప్రతీ భాగం మారుతుంటుంది.
- **నాట్యం**: సంగీతం, పదాలు లేకపోయినా ఒక నాట్యం ద్వారా కథను తిరిగి చెప్పండి.
- **మొదటి పది**: కథలోని మొదటి పది అంశాలను పిల్లలు వ్యక్తిగతంగా గానీ, గుంపులుగా గానీ రాయనివ్వండి.
- **కాలక్రమ వివరాల పుస్తకాలు**: పిల్లలు నెమ్మదిగా కూర్చొని కథలోని వివరాలను తమ పుస్తకాలలో రాసుకోవడానికీ, అది వారికి ఏవిధంగా అన్వయిస్తుందో రాసుకోడానికి అవకాశం ఇవ్వండి.



© 2016 Kids Around the World

**ఆటలు 1**:

- **బంతి ఆట**: ఒక బంతిని వినియోగిస్తూ అనేక కథలను ఆడవచ్చు. పిల్లలను ఒక వృత్తంలో నిలువబడనివ్వండి. “వెళ్ళండి” అని మీరు చెప్పినప్పుడు లేక సంగీతాన్ని ఆరంభించినప్పుడు పిల్లలు వారి చేతిలోఉన్న బంతిని ప్రక్కనున్నవాడికి అందిస్తూ ఉండాలి. మీరు “అగండి” అని చెప్పేంతవరకూ లేదా సంగీతాన్ని నిలిపేంతవరకూ వారు చెయ్యాలి. ఆ విధంగా జరిగిన సమయంలో బంతి ఎవరిచేతిలో ఉందో వారు ఆ కథలోని ఒక భాగాన్ని గట్టిగా చెప్పాలి. “వెళ్ళండి” అని మీరు చెప్పిన తరువాత లేదా సంగీతం ఆరంభం అయిన తరువాత పిల్లలు బంతిని కొనసాగిస్తారు, మీరు “అగండి” అని చెప్పినప్పుడు వారు కథలోని తదుపరి భాగాన్ని చెప్పాలి, కథ పూర్తిగా తిరిగి చెప్పేంతవరకూ కథను కొనసాగించవచ్చును.
- **తాడు ఆట**: 15 అడుగుల పొడవు ఉన్న తాడును తీసుకోండి. వాటి అంచుల్ని ముడివేయండి. పిల్లలు ప్రతిఒక్కరూ వృత్తంగా నిలువబడి ఆ తాడును పట్టుకొనేలా చూడండి. పిల్లలు తాడును ఒక దిశలో కదపడం ఆరంభించండి.“ఆపండి” అని మీరు అన్నప్పుడు తాడు ముడికి దగ్గరగా ఉన్న వ్యక్తి కథలోని తరువాత భాగాన్ని చెప్పాలి. కథ పూర్తిగా చెప్పేంతవరకూ ఈ విధంగా చెయ్యండి.
- **మూవర్స్, షేకర్స్ (కదిలించేవారు, ఊపేవారు)**: సంగీతం వినిపిస్తున్నప్పుడు బంతిని ఒకరినుండి మరొకరికి పంపుతుండండి. సంగీతం ఆగినప్పుడు, బంతిని చేతిలో పట్టుకున్నవారు (ఒక వృత్తంలో పిల్లల్ని నిలబెట్టినప్పుడు ఒక ముడివేసిన తాడును వినియోగిస్తున్నట్లయితే ఆ తాడు ముడిని పట్టుకున్నవారు) వచనంలోని తరువాత భాగాన్ని మీరు అడిగిన విధానంలో చెప్పాలి. ఒక ఉదాహరణ:
    - మామూలు వేగంతో
    - ఒక స్థలంలో ముందుకు కదులుతూ
    - వేళ్ళమీద లేచి నిలబడుతూ చిన్న శబ్ధంతో
    - ముందుకు కదులుతూ గట్టిగా అరవడం
    - నెమ్మదిగా ముందుకు కదులుతూ నెమ్మదిగా చెప్పడం
    - వెనక్కి నడుస్తూ సాధారణ స్వరంతో చెప్పడం
- **మ్యూజికల్ ఛెయిర్స్**: పిల్లలందరూ ఒక వృత్తంలో ఉండేలా చూడండి. వారికందరికీ సరిపోయినన్ని కుర్చీలను ఏర్పాటు చెయ్యండి. వాటిలో ఒక దానిని తీసివేయండి. కుర్చీలు బయటివైపుకు తిరిగి యుండాలి. అందరూ కుర్చీలలో కూర్చుంటారు, ఒకరికి మాత్రం కుర్చీ ఉండదు. సంగీతం ఆరంభం అయినప్పుడు పిల్లలందరూ గడియారపు ముల్లు దిశలో నడుస్తుంటారు. మీరు సంగీతాన్ని ఆపినప్పుడు , ప్రతీ ఒక్కరూ తమ కోసం కుర్చీని చూసుకోవాలి. కుర్చీ దొరకకుండా నిలిచిపోయిన వ్యక్తి కథలోని మిగిలిన భాగాన్ని చెప్పాలి. కథ పూర్తిగా తిరిగి చెప్పేంతవరకూ ఈ విధంగా చెయ్యండి.
- **తిరిగి చెప్పడంలో సమయం చూడడం**: గుంపులలో ఉన్న పిల్లలు ఒక నిర్ణీత సమయంలో కథను ఎంత సమయంలో తిరిగి చెప్పగలరో చూడండి.
- **“టింగో, టింగో, టింగో”**: పిల్లలందరూ ఒక వృత్తంలో ఉండేలా చూడండి. “టింగో టింగో టాంగో” అని పిలుస్తూ మీ చేతిలో ఉన్న వస్తువును (బంతి) ప్రక్కవారికి అందించండి. మీరు ‘టాంగో’ అని పలికినప్పుడు ఎవరిచేతిలో బంతి ఉందో వారు కథలోని తరువాతి భాగాన్ని చెప్పాలి. పదాల మధ్య సమయంలో తేడా ఉండేలా చూడండి, ఎందుకంటే బంతి ఎవరిచేతిలోనికి రాబోతుందో పిల్లలకు తెలియదు.
- **క్రమంలోనికి రావడం**: కథను చెపుతుండగా కథలోని వివిధ సంఘటనలను చిన్నబిడ్డలు తమ కాగితాలలో రాయండి. ప్రతీ చిన్నబిడ్డకు ఒక కాగితాన్ని ఇవ్వండి. కథ ప్రకారంగా వాటిని ఒక క్రమంలో ఉంచనివ్వండి.
- **బంతిని గానీ, బూరనుగానీ ఎగరవేయడం**: పిల్లలు 8 మంది చొప్పున వృత్తాల్లో కూర్చోనివ్వండి. “వెళ్ళండి” మీరు చెప్పినప్పుడు గానీ, సంగీతం ఆరంభం అయినప్పుడు గానీ పిల్లలు బంతి/బూరను ఒకరినుండి మరొకరికి ఎగరవేయాలి, సంగీతాన్ని ఆపినప్పుడు లేక “ఆపండి” అని మీరు చెప్పినప్పుడు తమ చేతుల్లో బంతి ఉన్నవారు కథలోని తరువాత భాగాన్ని చెప్పాలి. కొంచెం ఆసక్తికరంగా ఉండేందుకు బూరను ఊదడానికి ముందు దానిలో ఒక గోళీని గానీ, చిన్న రాయిని గానీ ఉంచండి.
- **బూరను ఊదడం, “ఆశ్చర్యం”**: కథలో వివిధభాగాలు ఉంటాయి, వాటికి చాలిన బూరలు మీ వద్ద ఉండాలి. ఈ కార్యాన్ని చెయ్యడానికి ముందు, కాగితం ముక్కలమీద కథలోని వివిధభాగాలను రాయండి. ఒక్కొక్కముక్కను ఒక్కొక్క బూరలో ఉంచండి. బూరను ఊది దారంతో గట్టిగా కట్టండి. బూరలు మధ్యలో ఉంటి పిల్లలందరూ వృత్తంలో నిలువబడాలి. మీరు పిలిచినప్పుడు పిల్లలు బూరలమీద కూర్చోవాలి. అవి పగిలిపోయేంతవరకూ వాటిమీద కూర్చోవాలి. దానిలోని కాగితాలను వాటిలోని కథాభాగాల్ని సరియైన క్రమంలో ఉంచనివ్వండి.




© 2016 Kids Around the World

**ఆటలు 2**:

- **గుసగుసలు**: పిల్లల్ని ఒక వృత్తంలో కూర్చోనివ్వండి. కథలోని మొదటి భాగాన్ని మొదటి వ్యక్తి చెవిలో నెమ్మదిగా చెప్పండి. ఆ అమ్మాయి లేక అబ్బాయి తన ప్రక్కనున్నవారి చెవిలో కథలోని తరువాత భాగాన్ని నెమ్మదిగా చెపుతారు. చివరి వ్యక్తి వరకు చెప్పనివ్వండి, చివరి వ్యక్తి తన వంతు కథను గుంపుకు చెపుతారు.
- **పాచిక (డైస్)**: ప్రతీ గుంపుకు ఒక పాచిక ఇవ్వండి. మొదటి వ్యక్తి పాచికను క్రింద వెయ్యాలి. అది 1 లేక 2 చూపిస్తే ఆ వ్యక్తి ప్రక్కనున్ని వ్యక్తికి అందించాలి. కథలోని భాగాన్ని వాళ్ళు చెప్పనవసరం లేదు, పాచికలో 3 లేక 4 సంఖ్య వచ్చినప్పుడు వాళ్ళు కథలోని భాగం చెప్పాలి. అది 5 లేక 6 చూపించినప్పుడు దానిని తిరిగి వెనకకు ఇచ్చెయ్యాలి. దానిని తీసుకున్న వారు కథలోని తరువాత భాగాన్ని చెపుతారు.
- **కథ కార్డులు**: కథలోని ఒక్కొక్క భాగాన్ని ఒక్కొక్క కాగితంలో రాయండి. లేక చిత్రపటాల్ని గీయండి. వాటిని పిల్లలకు ఇవ్వండి. పిల్లలు వాటిని ఒక క్రమంలో ఉంచనివ్వండి. అలా చెయ్యడానికి వారికి కొంత సమయాన్ని ఇవ్వండి. కథలోని మిగిలిన వరుసలను రాయనివ్వండి, గుంపులలో ఎవరు ముందుగా చేస్తారో చూడండి.
- **గుర్తుల బాష**: మాటలు వినలోని వారికి చెపుతున్నట్టు మరొక వ్యక్తికి కథను చెప్పండి. అది ఏ విధంగా ఉంటుందో చూడండి.
- **బైబిలు కథను అంచెలంచెలుగా చెప్పడం**: పిల్లల్ని జట్టులుగా చెయ్యండి. వారికి నియమించిన స్థలానికి పరుగెత్తాలి, మళ్ళీ వెనక్కి రావాలి. వారు వెనక్కి వచ్చినప్పుడు కథలోని తరువాత భాగాన్ని చెప్పాలి. తరువాత వ్యక్తి తన స్థలం వద్దకు పరుగెత్తి, వెనుకకు వచ్చినప్పుడు కథలోని తరువాత భాగాన్ని చెప్పాలి. ప్రతీ గుంపు కథను పూర్తిచేసేవరకూ ఇలా చెయ్యాలి.
- **గోడమీద రాత విధానం**: బైబిలు కథలోని వివిధ భాగాలను బోర్డుమీద వాక్యాలను కలగలిపి రాయండి. కథలోని మొదటిభాగాన్ని గుర్తించి దానిని ఒక బాణం గుర్తుతో రెండవభాగాన్ని కలపాలి, ఆ రెంటినీ గట్టిగా చదవాలి. తరువాత వ్యక్తి రెండవ భాగం నుండి మూడవ భాగం వరకూ బాణంతో గుర్తించి ఈ రెంటినీ గట్టిగా చదవాలి. కథ పూర్తిగా మరొకసారి ముగించే వరకు ఈ విధంగా చెయ్యాలి.
- **దాగుకోవడం, కనుగొనడం**: బైబిలు కథలోని వాక్యాలను కాగితంలో గానీ, కార్డుల మీద గానీ రాయండి. గదిలో వాటిని ఉంచండి. వాటిని గుర్తించాలని పిల్లల్ని పంపండి. వాటినన్నిటిని వారు గది ముందుకు తీసుకొని రావాలి, వాటిని ఒక క్రమంలో ఉంచాలి. పిల్లల్లో ఒకరు వాటిల్లోని కథను చదవాలి, తిరిగి చెప్పాలి. కార్టులను దాయకుండా కూడా ఈ పనిని చెయ్యవచ్చు. కార్టులన్నిటినీ కలిపి పిల్లలకు ఇవ్వండి, వాటిని ఒక క్రమంలో ఉంచి కథను తిరిగి చెప్పేలా చూడండి.
- **కథను వెంటాడడం**: కథలోని ప్రతీ బాగాన్ని కార్టులలో రాయండి. ఒక్కొక్క భాగాన్ని ఒక్కొక్కరి వెనుక అతికించండి. పిల్లలు కథను ఒక క్రమంలో ఉండేలా పిల్లలు ఒకరితరువాత ఒకరు నిలబడాలి, ప్రతీ ఒక్కరూ తమ ముందు ఉన్న కథాభాగాన్ని చదడవం ద్వారా కథను పూర్తిగా తిరిగి చదవనివ్వండి.
- **నక్షత్రం ఎవరి వద్ద ఉంది**: అట్టతో ఒక నక్షత్రాన్ని తయారు చెయ్యండి. పిల్లలు గుండ్రంగా కుర్చీలలో కూర్చోవాలి. పిల్లలందరూ కళ్ళుమూసుకోవాలని చెప్పండి. మీరు తయారు చేసిన నక్షత్రాన్ని ఎవరి కుర్చీకిందైనా ఉంచండి. తరువాత కళ్ళు తెరవమని చెప్పండి. వారు కళ్ళు తెరచి చూచినప్పుడు ఎవరిక్రింద నక్షత్రం ఉందో వారు కథలోని ఒక భాగాన్ని చెప్పాలి. ఆ వ్యక్తి కథలోని మొదటి బాగాన్ని చెప్పిన తరువాత, మరల అందరూ కళ్ళుమూసుకొని ఉండాలి, మరలా నక్షత్రాని ఒకరి కింద ఉంచడం, వారు కథలోని తరువాత భాగాన్ని చెప్పడం, కథ పూర్తిగా చెప్పేంతవరకూ చెప్పనివ్వండి. నక్షత్రం బదులు ఒక నాణాన్ని గానీ, లేక మరొక గుర్తునుగానీ ఉంచాలి.



© 2016 Kids Around the World



♦ పరిశోధన ప్రశ్నలు – మనసు (వాస్తవాలు)

కథలోని సారాంశాన్ని అర్థం చేసుకోవడం నా లక్ష్యం.
కథ ఏమి చెపుతుంది? కథలో ఏమి జరిగింది?
నేను దేవుని వాక్యం ద్వారా ఆయనను తెలుసుకోవాలని కోరుతున్నాను.

---

ఎ. కథ చెపుతున్నప్పుడు నీవు దేనిని గురించి ఆలోచిస్తున్నావు? ఆ కథ నీకు ఎలా అనిపిస్తుంది?

బి. నీవు కథలో ఉన్నట్టుగా ఊహించుకున్నావా? కథ చెప్పిన తరువాత నీవు దేనిని చూశావు? విన్నావు? గుర్తించావు?

సి. కథలో నీకు బలంగా వినిపించిన సంగతేమిటి?

డి. ఈ కథలో దేవుడు/ప్రభువైన యేసు వారికి బోధిస్తున్నదేమిటి?

ఇ. గతంలో చెప్పిన కథలలో ఏ యే సందర్భాలలో దేవుడు దీనిని చెయ్యడం చూశావు?

ఎఫ్. ఈ కథ చెపుతున్నప్పుడు గత కథలలో ఏమైనా గుర్తుకు వచ్చాయా? ఎటువంటి సంబంధాలు నీవు కలిగియుంటున్నావు?

జి. మన కథలలో ఏ కథలు ................................. గురించి చెపుతున్నాయి?

హెచ్. అర్థం చేసుకోడానికి కష్టంగా గానీ, ఇబ్బందిగా గానీ ఉన్నదేమిటి?

ఐ. మనుష్యులతో దేవుడు/యేసు సంబంధం గురించి ఆ కథ ఏ విధంగా వివరిస్తుంది?

జె. దేవుడు/యేసుతో ....................................సంబంధం గురించి ఈ కథలో ఏమి నేర్చుకుంటున్నాము?

కె. ఈ కథలో దేవుడు/యేసు మనుష్యులకు ఏ విధంగా స్పందిస్తున్నారు?

ఎల్. ................................జరిగినప్పుడు దేవుడు/యేసు ఏ విధంగా స్పందిస్తున్నారు?

యం. ప్రజలు ఏ విధంగా స్పందించారు?

ఎన్. దేవుడు/యేసు ఏ విధంగా.......?

ఓ. ఈ సంఘటన ద్వారా దేవుడు/యేసు వారికి ఏమి బోధిస్తున్నాడు?

పి. ఈ కథ ద్వారా నీవు ...............గురించి ఏమి నేర్చుకున్నావు?

- దేవుడు?
- యేసు?
- ఈ కథ?
- యేసును అనుసరించడం అంటే ఏమిటి?
- నీవు?

క్యు. దేవుడు/యేసు ఏ విధంగా ఉంటారు అని మనం నేర్చుకున్నాం?

ఆర్. ఈ కథలో ప్రజలు ఎటువంటి ఎంపికలు చేశారు? ఇంకా ఎటువంటి ఎంపికలు చేసుయుండాల్సింది? వారు చేసిన ఎంపికలను బట్టి ఏమి జరిగింది?

ఎస్. ఈ కథలోని వ్యక్తుల నమ్మకాలు, ప్రవర్తన, వైఖరులలో ఎటువంటి మార్పులను అనుభవించారు?

టి. ఈ కథ నుండి దేవుడు/యేసును గురించి ఏమి గమనించావు?

యు. దేవుడు/యేసును వెంబండించడానికి చొరవ తీసుకోవడంలో ..................... ఏమిటి?


వి. ఈ కథలోని వ్యక్తులు ఏ విధంగా ఒకలా ఉన్నారు? ఏ విధంగా ఒకేలా ఉన్నారు?

డబ్ల్యు. మన పరిస్థితులు దీనికి తగినవిగా ఉన్నాయి?



© 2016 Kids Around the World

♦ పరిశోధన ప్రశ్నలు – హృదయం (భావాలు)



భావోద్రేకంగానూ, ఆత్మీయంగానూ కథతో సంబంధపడదని నా లక్ష్యం. కథను నా హృదయంలోనికి చొరబడనిస్తాను. ఈ కథ నాకు ఏవిధంగా సంబంధాన్ని కలిగియుంది?
కథ ఏమి చెపుతుంది? కథలో ఏమి జరిగింది?
ఈ కథ ఎందుకు అంత ప్రాముఖ్యమైనది? నాకు ఎందుకు ప్రాముఖ్యమైనది?
దేవుని వాక్యంద్వారా ఆయనను ప్రేమించడానికి ఇష్టపడుతున్నాను.

---

ఎ. ఈ కథలో నీకు నచ్చిన అంశం ఏమిటి? నీకు ఇష్టం లేనిదేమిటి?

బి. కథలో నీకు బలంగా వినిపించిన సంగతేమిటి?

సి. ఈ నాటి కథలో దేనిని ప్రాముఖ్యమైన భాగంగా ఎంచుతున్నావు?

డి. ఈ కథను వినినప్పుడు నీకు ఎటువంటి భావాలు కలిగాయి? ఒకవేళ..........................నీకు ఏమనిపిస్తుంది?

ఇ. కథను వింటున్నప్పుడు ఏమిని ఆలోచిస్తున్నావు?

ఎఫ్. కథ చెప్పిన తరువాత దేని గురించి నీవు ఆశ్చర్యపడుతున్నావు?

- ఏ విధమైన భావోద్రేకాలను గురించి నీవు ఆలోచిస్తున్నావు?
- ఎటువంటి భావాలు ప్రేరణకు గురయ్యాయని నీవు తలస్తున్నావు?
- అది దేనిలా ఉందని నీవు తలస్తున్నావు?

జి. ఈ కథలో .............................. హృదయంలోనూ, మనసులోనూ ఎటువంటి ఆలోచనలున్నాయని నీవు తలస్తున్నావు?

హెచ్. ఈ కథలో నిన్ను ఆశ్చర్యపడేలా చేసిందేమిటి?

ఐ. ఈ కథలో ఎవరితో నిన్ను నీవు సంబంధించుకున్నావు?

జె. ఈ కథలో దేవుడు/యేసుకు ప్రాముఖ్యమైనది ఏమిటి? కథలోని వ్యక్తికి ప్రాముఖ్యమైనదేమిటి?

కె. ఏ విషయాలలో మనం ..................................... లా ఉన్నాం? ఏ విషయాలలో భిన్నంగా ఉన్నాం?

ఎల్. కథను వినిన తరువాత నిన్ను నీవు చూసుకొనే విషయంలో నీ దృక్పథం ఏ విధంగా మార్చింది?

యం. దేవుడు నిన్ను ఎప్పుడైనా వినియోగించుకున్నాడా?

ఎన్. ఎందుకు నీవు ఆలోచిస్తున్నావు?

ఓ. దేవుడు ఈ కథను బైబిలులో ఎందుకు ఉంచాడు?

పి. దేవుడు/యేసును గురించి ఇప్పుడు నీవు ఏమనుకుంటున్నావు?

క్యు. నీవు ఇంతవరకూ ఎన్నడూ గుర్తించని అంశాన్ని ఈ కథలో ఏమైనా గమనించావా?


ఆర్. ఈ దినం నీవు వినిన దానిలో అత్యంత ఆసక్తిగా ఉన్న అంశం ఏమిటి?

ఎస్. ఈ కథ నిన్ను ఏ విధంగా సవాలు చేస్తుంది? ఏ విధంగా ప్రోత్సహించింది?



© 2016 Kids Around the World

♦ స్పందన ప్రశ్నలు – చేతులు (కార్యాలు)



ఈ కథనుండి నేను నేర్చుకున్న దానిని అన్వయించుకోడానికీ, దాని ప్రకారం చెయ్యడానికీ పరిశుద్ధాత్మ నడిపింపును వెదకడం నా లక్ష్యం.
ఆ కథను నా జీవితానికి ఏ విదంగా అన్వయించుకోగలను?
ఈ కథనుండి నేను నేర్చుకున్న దానినుండి దేవుడు నన్ను ఏమి చెయ్యాలని కోరుతున్నాడు?
ఆయన వాక్యం నుండి నేను నేర్చుకున్న దానికి నేను లోబడడం ద్వారా దేవుణ్ణి సేవించాలని కోరుతున్నాను.

---

ఎ. ఈ దినం ఈ కథ నిన్ను ఏ విధంగా ఆలోచింపచేసింది? నీ జీవితాన్ని మార్పుచేసుకోవడానికి వేటిని మార్చుకోవాలని నీవు తలంచావు?

బి. ఈ దినం నేర్చుకున్నదానినుండి దేవుడు/యేసు/పరిశుద్ధాత్మ నిన్ను ఏమి చెయ్యాలని కోరుతున్నారు?

సి. దేవుడు/యేసు/పరిశుద్ధాత్మ నీకు ఏమి చెపుతున్నారని నీవు తలస్తున్నావు?

డి. ఈరోజు కథను బట్టి నీవు చెయ్యాల్సిన భిన్నమైన కార్యం ఏమిటి? దేవునిని ప్రేమించడంలోనూ, ఆయనను సేవించడంలోనూ ఈ కథ నీలో ఎటువంటి మార్పును తీసికొనివచ్చింది?

ఇ. ఈ కథనుండి ప్రభువైన యేసుకు అనుచరుడిగా ఉండడం గురించి ఏమి నేర్చుకున్నావు? ఈ తలంపును ఈ వారం నీ జీవుతంలో ఏ విధంగా ఆచరణలో ఉంచబోతున్నావు?

ఎఫ్. దేవునికి/యేసుకు ఈ దినం ఏ విధంగా స్పందించాలి?

జి. ఈ కథను వినిన తరువాత ఏ విదంగా ప్రత్యేకమైన రీతిలో జీవిస్తావు?

హెచ్. దేవుణ్ణి ఈ విధంగా తెలుసుకోవాలని కోరుతున్నావా? దేవుడు/యేసు/పరిశుద్ధాత్మ మీకు సహాయం చేయునట్లు ఏదైనా మార్పుకలుగుతుందా?

ఐ. ఈ కథను ఈ వారం ఎవరితో పంచుకుంటువ్నావు?

జె. దేవుడు తన వృత్తాంతంలో నీవు కూడా భాగం కావాలని కోరుతున్నట్లు ఏ విధంగా తలస్తున్నావు?



© 2016 Kids Around the World

© 2016 Kids Around the World

© 2016 Kids Around the World

kids around the world

www.katw.net